ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు అరికట్టవచ్చు

-గజ్వేల్ సిఐ సైదా

గజ్వేల్ టౌన్, జూలై 24 (ప్రభాతవార్త): ట్రాఫిక్, రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను అరికట్టవచ్చని గజ్వేల్ సిఐ సైదా పేర్కొన్నారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపోలో బుధవారం జరిగిన ప్రమాద రహిత వారోత్సవాల కార్యక్రమంలో సిఐ సైదా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధులు అయిపోయిన తర్వాత తగినంత విశ్రాంతి తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని, దీనివల్ల ప్రమాదాలు జరగకుండా ఉంటుందన్నారు. బస్సు డ్రైవర్లు బస్సులను బస్టాపులలో ఎడమవైపు మాత్రమే ఆపాలని తెలిపారు. జిపిపి డిపో మేనేజర్ పవన్ మాట్లాడుతూ డ్రైవర్లు ఏకాగ్రతతో బస్సులు నడుపుతున్నారని, ఆర్టీసీ ప్రయాణం సురక్షితమని డ్రైవర్లను కొనియాడారు. జిపిపి డిపోలో ఈ సంవత్సరం మెయింటనెన్స్ స్టాఫ్ పూర్తి సహకారంతో జీరో యాక్సిడెంట్స్ ఇయర్‌గా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిపిపి డిపో అసిస్టెంట్ మేనేజర్ బాబునాయక్, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ జమీల్, డ్రైవర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల భద్రత ప్రధాన లక్ష్యం : మెదక్ ఎస్పీ

కొల్చారం, జూలై 24 ప్రభాతవార్త: జిల్లా పరిధిలోని ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటూ చట్ట పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కారం చేస్తూ ప్రజల భద్రత ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటుచేసిన క్విక్ రియాక్షన్ టీమ్స్ ఏర్పాటు సమావేశం లో ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పరిధిలోని సమాన్యుడిని దృష్టిలో పెట్టు కొని వారికి భరోసా కలిగించే విధంగా పోలీసింగ్ ఉంటుందని, శాంతి భద్రతల విషయంలో కఠినంగా ఉంటామన్నారు. విద్వేషాలను రెచ్చగొట్టే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. జిల్లా పోలీస్ సిబ్బందితో 3 క్విక్ రియాక్షన్ టీమ్స్ ఏర్పాటు చేసి జిల్లాలో శాంతి సౌమ్యం, పార దర్శక నిర్వహణకు ఈ క్విక్ రియాక్షన్ టీమ్స్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఎవరైనా చట్టవిరుద్ధ కార్యకలాపాలను నిర్వహిస్తుంటే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100 లేదా పోలీస్ స్టేషన్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712657888 కు తెలియజేయాలన్నారు. ప్రజలందరూ కలిసి గట్టుగా శాంతి భద్రతల పరిరక్షణ కోసం సహకరించాలని కోరారు.

నల్లవాగు ప్రాజెక్టులోకి వరద నీరు చేరుతున్న దృశ్యం

నల్లవాగు ప్రాజెక్టులోకి వరద నీరు

సిర్గాపూర్, జూలై 24, ప్రభాతవార్త: మండల కేంద్రం శివారులోని నల్లవాగు ప్రాజెక్టు (రెండో మధ్యతరహా ప్రాజెక్టు)లోని వరద నీరు చేరుకుంటోంది. మూడు నాలుగు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ఎగువ ప్రాంతం నుంచి జలాశయంలోకి వరద నీరు చేరుకుంటోంది. డెడ్ స్టోరేజ్‌లో ఉన్న ప్రాజెక్టులో 2 ఫీట్ల వరద నీరు చేరిందని ప్రాజెక్టు సిబ్బంది జలీల తెలిపారు. నల్లవాగు పూర్తిస్థాయి నీటి మట్టం 1493 ఫీట్లు కాగా ప్రస్తుతం 1481 ఫీట్ల వద్ద వరత నిల్వ ఉన్నట్లు జలీల్ పేర్కొన్నారు. ప్రాజెక్టులోకి వరద నీరు చేరుకుంటుండటంతో మండల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

త్రిబుల్ ఆర్ భూసేకరణ కోసం రైతులు సహకరించాలి

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

రైతులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

నర్సాపూర్, జూలై 24,ప్రభాతవార్త: రీజినల్ రింగ్‌రోడ్‌లో భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం నుంచి మెరుగైన పరిహారం ఇప్పించేందుకు కృషి చేస్తానని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. బుధవారం ఆర్డీవో కార్యాలయంలో రీజినల్ రింగ్ రోడ్‌లో భూముల కోల్పోతున్న రత్నాపూర్, చిన్నచింతకుంట గ్రామానికి చెందిన రైతులతో సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో పలువురు రైతులు అడిగిన పలు అంశాలపై కలెక్టర్ రాహుల్‌రాజ్ సమాధానం ఇచ్చారు.రైతులకు న్యాయమైన పరిహారం చెల్లించడం కోసం ఇప్పుడున్న మార్కెట్ రేటు ప్రకారం జిల్లా కమిటీని వేశామని ఈ కమిటీ ద్వార మార్కెటన రేటును సవరించడం జరుగుతందని తెలిపారు.దీంతో రైతులకు సరైన పరిహారం లభిస్తుందని తెలిపారు. కొందరు రైతులు భూమికి బదులుగా భూమి ఇవ్వాలని కోరగా చట్టంలో అటువంటిది ఏమి లేదని భూమి ఇవ్వడం సాధ్య పడదని అన్నారు. కాగా కొందరు రైతులు అలైన్మెంట్ మార్పు విషయంలో అడగగా అలైన్మెంట్ ఎట్టి పరిస్థితుల్లో మారదని ఇప్పటికే ప్రభుత్వం స్పష్టం చేసిందని అన్నారు. త్రిబుల్ ఆర్ భూసేకరణ కోసం రైతులు సహకరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ కోరారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, తహశీల్దార్‌లు నర్సాపూర్ కమలాద్రి, శివ్వంపేట శ్రీనివాసచారి తదితరులుపాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రతి పాదనలు సిద్ధం చేయాలి : జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

నర్సాపూర్, జూలై 24, ప్రభాతవార్త : ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రభుత్వ భూమికి సంబందించిన ప్రతి పాదనలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. బుదవారం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం జక్కపల్లి గ్రామ శివారులో స్థల పరిశీలన చేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అన్ని జిల్లాల్లో నియోజకవర్గాల్లో రెసిడెన్సియల్ స్కూల్ కాంప్లెక్స్ నర్మాణాలు చేపట్టాలని ఆదేశించిందన్నారు. అందులో బాగంగానే జక్కపల్లి గ్రామం వద్ద ఉన్న ప్రభుత్వ భూమిని పరిశీలించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ భూమికి సంబందించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. బిసి ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ విధ్యార్థుల్లో భేదాబిప్రాయం ఉండోద్దన్న ఉద్దేశంతో ఒకే చోట ఉండి చదువుకోవాలని ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఇంటిగ్రేటేడ్ రెసిడెన్సియల్ స్కూళ్ళను ఏర్పాటు చేస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, తమాశీల్దార్ కమలాద్రి, ఆర్ఐ సిద్దిరాంరెడ్డి, సర్వేయర్ మొగులయ్య సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామీణ ఆవిష్కరణల కోసమే 'ఇంటింటా-ఇన్నోవేటర్' : అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ మనోజ్

జోగిపేట, జూలై 24, ప్రభాతవార్త: గ్రామీణ ఆవిష్కర్తలకు గొప్ప అవకాశం ఇంటింటా-ఇన్నోవేటర్ కార్యక్రమం అని అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ మనోజ్ అన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను బుధవారంనాడు అందోలు ఎంపిడివో సమావేశ మందిరంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందోలునుంచి అత్యధికంగా ఆవిష్కరణలు వెలికితీసే విధంగా అన్నిశాఖలను చెందిన అధికారులు ప్రయత్నం చేయాలని సూచించారు. ఇందులో రైతుల, గృహిణులు, విద్యార్థులు, యువకులు, విద్యావంతులు ఎవరైనా పాల్గొగన వచ్చని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో చాలామట్టుకు నూతన ఆవిష్కరణలు జరిగినప్పటికీ అవి పెద్దగా ప్రాచుర్యంలోకి రావని, అలాంటి వాటిని గుర్తించి ఇన్నోవేషన్ కార్యక్రమంలో పొందుపరిచేలా చూడాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతువేదికలు, గ్రామసభల ద్వారా ఈ కార్యక్రమం గురించి విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ముఖ్యంగా గ్రామీణ నూతన ఆవిష్కరణకు సంబంధించిన వివరాలను 9100678543 నెంబరుకు వాట్సాప్ లేదా క్యూఆర్ కోడ్ ద్వారా పంపవచ్చని ఆయ న తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో రాజేష్, ఇన్నోవేషన్ జిల్లా కోఆర్డినేటర్ సాయిశ్రీజ, ండల వ్యవసాయాధికారిని విజయరత్న, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఇంటింటా-ఇన్నోవేటర్ పోస్టర్ విడుదల చేస్తున్న అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ మనోజ్

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

సంగారెడ్డి కలెక్టరు వల్లూరి క్రాంతి

కల్హేర్, జూలై 24 ప్రభాతవార్త: మహిళలు ఆర్థికంగా ఎదిగి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని సంగారెడ్డి జిల్లా కలెక్టరు వల్లూరు క్రాంతి అన్నారు.బుధవారం కల్హేర్‌లోని వివిధ కార్యాలయాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో మహిళా సమైఖ్య కార్యక్రమంలో పాల్గొని ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. మహిళ సంఘాలు ముందుకు వచ్చి ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లాబదాయకంగా ఉంటే మేము సపోర్ట్ చేస్తామన్నారు. మీ మండలంలో ఎక్కడ యూనిట్ పెట్టుకున్న ప్రోత్సహిస్తామన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగాడానికి కోళ్ల పెంపకం, గేదెలు, కుట్టుమిషన్లు పాడి పరిశ్రమలు వివిధపనులకు రుణ సాయం అందిస్తామని చెప్పారు. దీన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టరు కోరారు. మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఎవరైనా మహిళలు ముందుకు వస్తే క్యాంటిన్ ఏర్పాటు చేసుకోవచ్చాని తెలిపారు. అదేవిధంగా పిండిగిర్ని అయిల్‌మిల్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేసుకోవచ్చని చెప్పారు. ప్రతి గ్రామ, మండలస్థాయి వరకు మహిళలు ప్రభుత్వం ఇచ్చే పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డీఓ జ్యోతి, ఆర్డిఓ అశోక్ చక్రవర్తి, తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఎంఈఒ శంకర్, ఐకెపీ ఏపీఓ సాయిలు, మహిళా సమాఖ్య కార్యకర్తలు, వివిధ గ్రామాల మహిళా సంఘాల మహిళలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టరు వల్లూరి క్రాంతి

విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతస్థాయిలో ఎదగాలి

కల్హేర్, జూలై 24 ప్రభాతవార్త: విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతస్థాయిలో ఎదగాలని సంగారెడ్డి జిల్లా కలెక్టరు వల్లూరి క్రాంతి అన్నారు. బుధవారం ఆమె కల్హేర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో మూడవ తరగతి నాలుగో తరగతి విద్యార్థులతో ఆమె మాట్లాడి స్వయంగా గుణాజాలను చదివించారు. విద్యార్థులు చేత బోర్డుపై రాయించారు. విద్యార్థులు బాగా చదువుకుని అత్యుత్తమ ర్యాంకులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. అనంతరం అంగన్‌వాడీకేంద్రంలో బాలింతలకు, గర్భిణీలకు అందిస్తున్న పౌష్టిక ఆహారం వివరాలను అడిగి తెలుసుకున్నారు.కాగా ఆరుగురు గర్భిణీలు,ముగ్గురు బాలింతలు ఉండగా వారికి పౌష్టికాహారం ఇస్తున్నట్లు చెప్పారు. అంగన్వాడీ కేంద్రం అపరిశుభ్రంగా ఉండటంతో పరిసరాలు శుభ్రంగా ఉండాలని కలెక్టర్ హెచ్చరించారు. వారి వెంట ఆర్డీఓ అశోక్ చక్రవర్తి, ఎల్‌డి ఎం.గోపాల్‌రెడ్డి, ఎంఈఒ. శంకర్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వర్షాకాలంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్

నర్సాపూర్, జూలై 24, ప్రభాతవార్త : నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో అధికారులు కొనసాగుతున్న అబివృద్ధి పనులపై. స్థానికంగా నెలకొన్న సమస్యలపై దృష్టి సారించాలని నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్ అన్నారు. బుదవారం నర్సాపూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో అశోక్‌గౌడ్ మాట్లాడుతూ పట్టణంలో ఆషాడమాసం సందర్భంగా నిర్వహించేబోయే బోనాల పండగకు ఏర్పాట్లు వర్షాకాలం అయినందున తీసుకోవల్సిన పలు జాగ్రత్తలు పై అప్రమత్తంగా ఉండాలన్నారు. అంతేగాక అన్నివార్డుల్లో వీధిదీపాల సక్రమంగా నిర్వహణ చేయడం మురికి కాలువలు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీల నిర్వహణ సక్రమంగా చేయడం ,మురికి నీరు,వర్షపు నీరు తరలింపు ఏర్పాటు చేయడం వంటి పనులు చేయడం, పరిసరాల పరిశుభ్రత పై అప్రమత్తంగా ఉండి బాగచేయడం వంటి పనులపై శ్రద్ధవహించ ప్రజలకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. అదేవిదంగా ఇంటి పన్నల వసూలు, వన మహోత్సవం నర్వహించడం వంటి ఆంశాలతో పాటు ఇతర అబివృద్ధి పనులపై అధికారులతో సమీక్షా సమావేశంలో చర్చిచడం జరిగింది. అంతేగాక సమావేవంలో చర్చించిన ఆంశాల పై అధికారులకు తగు సూచనలు, సలహాలు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలోమున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్ తో పాటు మున్సిఫల్ మేనేజర్ మదుసూదన్ ,జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రావు, శానిటెరి ఇన్స్పెక్టర్ సల్ల మురళీయోహన్,వార్డు అధికారులు రాములు, ఉదయ్, సురేశ్, రాజు, విజయలక్ష్మి, రణదీప్, ఆంజనేయులు, పరుశురామ్‌రెడ్డి, పాపారావు, రాములు, విష్ణు, భూపాల్, రాజు, వినీత్,ఎన్వరాన్‌మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, స్వప్న, అనురాద,జవాన్లు. జేమ్స్. నర్సింగరావు, సిబ్బంది పాల్గొన్నారు.

వర్షాకాలంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి...

నర్సాపూర్, జూలై 24, ప్రభాతవార్త : ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ సూచించారు. బుధవారం నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 1 వ వార్డు, 4 వ వార్డులను ఆయన పర్యటించి పరిసరాలను, పాఠశాల మరమ్మత్తు పనులను పరిశీలించారు,. ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్ మాట్లాడుతూ వర్షాకాలంలో పరిసరాల్లో చెత్తచెదారాలు లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.అన్ని వార్డుల్లో ని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఆయన మున్సిఫల్ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం 4వ వార్డులోని ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న మరమ్మత్తు పనులను పరిశీలించి త్వరితగతిన ఈ పనుల పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎరుకలి యాదగిరి, కాలనీ వాసులు అహ్మద్, అంజద్, జాఫర్, బాబుమియా, అక్బర్, రాజు, సలీం, వార్డు ఆఫీసర్ రాజు, సూపర్ వైజర్ వినీత్‌రాజు, సల్లమురళి, ఇంజనీర్ శ్రీకాంత్, వడ్డె రాములు, వడ్డె శ్రీను, నాగభూషణం, నర్సింలు, జవాన్, ఎల్లం, నర్సింగ్, పాల్గొన్నారు.

ఇన్‌చార్జి ఎంపిడిఓగా రఘు

పాపన్నపేట, జూలై 24, ప్రభాతవార్త: మండల ఇంచార్జి మండల పరిషత్ అధికారిగా రఘు బుదవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంత వరకు మెదక్ ఎంపిడిఓగా విధులు నిర్వహించిన రఘుకు పాపన్నపేట మండలానికి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ అధికారులు ఆదేశాలు జారీ చేయడంతో బుదవారం రఘు పాపన్నపేటకు చేరుకుని బాధ్యతలు స్వీకరించారు. పాపన్నపేట ఎంపిడిఓగా విధులు నిర్వహించిన సుబ్రహ్మణ్యంను నిజామాబాద్‌కు అధికారులు బదిలీ చేశారు.

13వ రోజుకు చేరిన రైతుల రిలే నిరహార దీక్షలు

నర్సాపూర్ జూలై 24. ప్రభాతవార్త : కొండ పోచమ్మ కాలువ మాకొద్దంటు కొన్ని రోజులుగా భూనిర్వాసిత రైతులు చేస్తున్న రిలే నిరహార దీక్షలు బుధవారంతో 13వ రోజుకు చేరింది. ఈ రైతుల నిరహార దీక్షలకు బిఎస్పీ నాయకులు జనార్ధన్‌గౌడ్ తన పూర్తి మద్దతుప్రకటించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ భూములు కోల్పోతున్న భూనిర్వాసిత రైతుల న్యాయమైన డిమాండ్‌లను ప్రభుత్వం వెంటను పరిష్కరించాలన్నారు.లేని పక్షంలో ఈ రైతుల పక్షాన నిలబడి పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నాపూర్, బ్రాహ్మణపల్లి, చిన్నచింతకుంట, లింగాపూర్, పెద్దచింతకుంట గ్రామాలకు చెందిన రైతులు ఈ దీక్షలోకూర్చున్నారు. ఈ దీక్షా కార్యక్రమంలో రైతులు నర్సింహ్మారెడ్డి, మమేశనగౌడ్, నారాయణ, గుర్రాల అంజయ్య, అంజాగౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, కిషన్, శ్రీశైలంయాదవ్, పెంటయ్య రైతులు పాల్గొన్నారు.

వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-డిఎం అండ్ హెచ్‌ఓ శ్రీరాం

పాపన్నపేట, జూలై 24, ప్రభాతవార్త: ప్రజలు వ్యాధుల పట్ల (డెంగ్యూ, మలేరియా)ల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య అధికారి శ్రీరాం సూచించారు. మంగళవారం మండల కేంద్రమైన పాపన్నపేటలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శ్రీరాం పరిశీలించి ఆసుపత్రిలో రికార్డులను పరిశీలించి వైద్యులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలే అవకాశాలు అధికంగా ఉంటాయని, అందుకు తగుజాగ్రత్తలు వహిస్తూ అప్రమత్తంగా ఉండాలన్నారు. దోమలు వ్యాప్తి పెరిగే అవకాశ అధికంగా ఉంటుందని అందుకు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేయాలన్నారు. ప్రజలు కాచి చల్లార్చిన నీటిని సేవించాలని సూచించారు. కార్యక్రమంలో పిహెచ్‌సి డాక్టర్ హరిప్రసాద్, సిహెచ్‌ఓ చందర్ తదితరులు పాల్గొన్నారు.

నిరాశ్రయులైన వారికి పునరావాసం కల్పించాలి

చిన్నశంకరంపేట, జూలై 24,ప్రభాతవార్త: ఇళ్లు కూలిపోయి నిరాశ్రయులైన బాధితులకు పునరావాసం కల్పించాలని ఎంపీడీవో దామోదర్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. బుధవారం చిన్నశంకరంపేటలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాలలో శిథిలావస్థకు చేరిన గృహాలను గుర్తించాలని తెలిపారు. గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉండాలని, పారిశుద్ధ్యంపై దృష్టి సారించి దోమల మందును పిచికారి చేయించాలన్నారు. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, విషజ్వరాల బారిన పడకుండా ఇంటి ముందు వర్షపు నీరు నిలువ ఉంచకుండా చూసుకోవాలన్నారు.

డ్రైవర్లు ఏకాగ్రతతో డ్రైవింగ్ చేయాలి : డిఎం

నారాయణఖేడ్ టౌన్, జూలై 24, ప్రభాతవార్త: ఆర్టీసి బస్సు డ్రైవర్లు ఏకాగ్రతతో జాగ్రత్తగా వాహనాలు నడిపి ప్రయాణీకులను సురక్షితంగా గమ్య స్థానాలకు చేర్చాలని నారాయణఖేడ్ ఆర్టిసి డిపో మేనేజర్ మల్లేశయ్య సూచించారు. మంగళవారం డిపోలో ప్రమాద రహిత వారోత్సవాలను మల్లేశయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లేశయ్య మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ బస్సులను తోలాలన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులూ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వారూప్ శెట్కార్, వైస్ చైర్మన్ దారం శంకర్, కమిషనర్ జగ్జీవన్‌లు హాజరు అయి డ్రైవర్లకు, కండక్టర్లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ డ్రైవర్లను ఘనంగా సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో సహాయ మేనేజర్ నర్సింహులు, మెకానికల్ ఇంజనీరు దశరథ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ సమస్యలను పరిష్కరించాలి

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మున్సిపాలిటీ, జూలై 24 ప్రభాతవార్త: రుణమాఫీ అమౌంట్ జమకాని ఇండియన్ బ్యాంక్ జనరల్ మేనేజర్‌తో సంప్రదించి సమస్యను పరిష్కరించవలసిందిగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ విజ్ఞప్తి చేశారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో రైతు రుణమాఫీపై జిల్లా వ్యవసాయ, లీడ్ బ్యాంకు మేనేజర్, జిల్లా కోఆపరేటీవ్ అధికారులతో కలిసి కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 47,616 మంది రైతు లకు లక్షలోపు రుణమాఫీలో భాగంగా 237.50 కోట్లు రుణమాఫీ జరిగిందని చెప్పారు. రుణమాఫీ అమౌంట్ జమకాని ఇండియన్ బ్యాంక్ జనరల్ మేనే జర్‌తో సంప్రదించి సమస్యను పరిష్కరించవలసిం గా జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. క్షేత్రస్థాయిలో రుణ మాఫీలో సమస్యలను ఎప్పటికప్పుడు నివృత్తి చేసు కొని ఈ పథకం పకడ్బందీగా అమలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రైతు రుణ మాఫీ బృహత్తర కార్యక్రమమని, రైతుల శ్రేయస్సు కోరి రైతు సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధా న్యత నిలుస్తుందని, ఈ దిశగా ముందుకు పోవా లన్నారు. తద్వారా వ్యవసాయరంగ అభివృద్ధి సాధ్య పడుతుందని చెప్పారు. వ్యవసాయ భూమి ఉండి రుణం తీసుకున్న ప్రతి రైతుకు రుణమాఫీ వర్తిస్తుందని చెప్పారు. ఇందులో ఎవరికైనా రుణమాఫీ జరగకపోతే మండల లేదా జిల్లా వ్యవసాయ అధికారులకు సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో మిగిలిన రైతులకు రుణమాఫీలో ఎదురవుతున్న సాంకేతిక సమస్యను పరిష్కరించి త్వరలోనే రుణ మాఫీ చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం సూచించిన విధంగా అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ జరుగుతుందని, అపోహ చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్, లీడ్ బ్యాంకు మేనేజర్ నరసింహమూర్తి, జిల్లా కోపరేటివ్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ రాజ్

పోలీసు స్టేషన్‌లో రికార్డులను పరిశీలిస్తున్న సీపీ డా॥అనురాధ

గంజాయి, డ్రగ్స్‌లను సమూలంగా నిర్మూలించాలి

సిద్దిపేట సిపి డా॥అనురాధ

సిద్దిపేట రూరల్(బెజ్జంకి), జూలై 24,ప్రభాతవార్త : గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై నిఘా పెట్టి సమూలంగా నిర్మూలించాలని సీపీ డా॥అనురాధ సూచించారు. బెజ్జంకి పోలీసు స్టేషన్‌ను సీపీ డా॥అనురాధ బుధవారం సందర్శించి రికార్డులను, స్టేషన్ పరిసరా ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది నిజాయితీగా విధులు నిర్వహించాలని..విధి నిర్వణహణలో ఎలాంటి అలసత్వం వహించొద్దన్నారు. స్టేషన్‌కువచ్చే ఫిర్యాదుదారులతో మర్యాద మాట్లాడాలన్నారు. ప్రతి కేసులో పారదర్శకంగా విచారణ చేపట్టాలన్నారు. స్టేషన్‌కు వచ్చే ప్రతి దరఖాస్తు దారునికి రశీదు ఇవ్వాలన్నారు. సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లోని బెల్టుషాపులపై నిఘా పెంచాలన్నారు. ఇసుక, పిడిఎస్ రైస్ అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టాలన్నారు. మహిళల రక్షణకు పెద్దపీట వేయాలన్నారు. అగస్టు 15 తర్వాత మెడికల్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని సద్వినియోగం చేసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఎసూచించారు గ్రామాల్లో పని చేయని సీసీ కెమెరాలను మరమ్మత్తులు చేయించాలన్నారు. చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించే వారిపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. కార్యక్రమంలో సిద్దిపేట ఏసీపీ మధు, సీఐ శ్రీను, ఐటిసెల్ ఎస్ఐ నరేందర్, సీసీఆర్పి సీఐ కమలాకర్ ఎస్ఐ కృష్ణారెడ్డి, ఎఎస్ఐ శంకర్‌రావు,హెడ్‌కానిస్టేబుళ్లు ఎల్లయ్య, కనకయ్య,అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

బొల్లారంలో బిజెపి కార్యవర్గ సమావేశం

కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న బిజెపి నాయకులు, కార్యకర్తలు

పటాన్‌చెరు, జూలై 24,ప్రభాతవార్త: బొల్లారం మున్సిపల్ పరిధిలో తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ, జిల్లా పార్టీ అధ్యక్షురాలు గోదావర

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం చేస్తున్న దృశ్యం

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు ఘన సన్మానం

కడ్తాల్,జులై 24 ప్రభాతవార్త : మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ (బాలుర) ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు బదిలీ, పదోన్నతులపై ఇతర పాఠశాలలకు వెళ్లిన 7 మంది ఉపాధ్యాయులు శ్రీనివాసచారి, రత్నమాల, రాఘవంద్రచారి, చంద్రమోహన్, శోభారాణి, భాస్కరరావు, బండి జంగయ్యలకు బుధవారం మండల కేంద్రంలో విద్యా వనరుల కేంద్రంలో ప్రధానోపాధ్యాయులు జంగయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కడ్తాల్‌లో పనిచేసిన కాలంలో పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల శ్రేయోభివృద్ధికి ఎంతో కృషి చేశారని వారి సేవలను కొనియాడారు. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులందరూ కలిసి పాఠశాలకు దాదాపు 25 వేల రూపాయల విలువైన ప్రింటర్, స్కానర్‌ను బహుమానాన్ని అందజేశారు. వారితోపాటు బదిలీపై వెళ్లిన వ్యాయామ ఉపాధ్యాయులు చంద్రమోహన్ వారి అమ్మ జ్ఞాపకార్థమే విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రస్సులు అందజేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో ఛైర్మన్ గంప వెంకటేష్‌గుప్తా, కడ్తాల్ తలకొండపల్లి మాజీ జడ్పీటిసిలు దశరథనాయక్, ఉప్పల వెంకటేష్, మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మి నరసింహారెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, గురిగిళ్ళ లక్ష్మయ్య, సింగిల్ విండో డైరెక్టర్ చేగూరి వెంకటేష్, జంగమ్మ చంద్రయ్య, ఉపాధ్యాయులు జిహెచ్ఎం శ్రీనివాసులు, యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి మల్లయ్య, తపస్ కార్యదర్శి సుమ రంజిత, పిఆర్‌టియు అధ్యక్షులు చీమర్ల రాధాకృష్ణరెడ్డి, శ్వేతా మాధురి, ఇంద్రారెడ్డి, శోభారాణి, కౌసల్య, జిహెచ్ఎం గోవర్ధన్‌రెడ్డి, భాగ్యలక్ష్మి, గీతాబాయి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌పార్టీ నాయకుడు హరిశంకర్ మృతి

-గుండెపోటుతో హఠాన్మరణం..నేతల శ్రద్ధాంజలి

ఘట్‌కేసర్, జూలై 24, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బర్ల హరిశంకర్ ముదిరాజ్ (51) బుధవారం గుండెపోటుతో మృతిచెందారు. ఘట్‌కేసర్ బాలాజీనగర్‌లోని తన ఇంట్లో ఉదయం నిద్రలేచిన కొద్దిసేపటికి గుండెపోటు వచ్చి కుప్పకూలి పడిపోగా కుటుంబసభ్యులు వెంకటాపూర్‌లోని నీలిమ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి పరిస్థితి విషమంగా ఉందని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని సూచించడంతో ఘట్‌కేసర్‌లోని సామాజిక ఆసుపత్రిలో ఈసీజీ పరీక్షించి చూడగా అప్పటికే మృతిచెందాడని వైద్యులు నిర్ధారించారు. మృతుడు హరిశంకర్‌కు భార్య సరోజ, కూతురు ప్రవళికలు ఉన్నారు. హరిశంకర్ హఠాన్మరణంతో ఆయన కుటుంబంలో విషాదం అలుముకుంది. హరిశంకర్ గతంలో టీడీపీలో క్రీయాశీలక నాయకునిగా, బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ బీసీ సెల్ అధ్యక్షులుగా పార్టీకి సేవలందించి, ప్రస్తుతం మున్సిపల్ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. బుధవారం బీఆర్ఎస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు చేయడానికి మంగళవారం రాత్రి హరిశంకర్ పార్టీ నాయకులకు పోన్లు చేసి సమాచారం ఇచ్చి ఉదయం తానే అకాల మృత్యువు చెందడం అందరిని కలచివేసింది. హరిశంకర్ మరణవార్త తెలుసుకున్న పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు ఆయన ఇంటికి చేరుకొని శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన భౌతికఖాయంపై పూలదండలు వేసి నివాళులు అర్పించి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, మాజీ జడ్పీచైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, మాజీ జడ్పీటీసీలు నక్క ప్రభాకర్‌గౌడ్, మంద సంజీవరెడ్డి, మున్సిపల్ బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, ఘట్‌కేసర్, పోచారం మున్సిపల్‌ల చైర్‌పర్సన్లు ముల్లి పావని జంగయ్యయాదవ్, బోయపల్లి కొండల్‌రెడ్డి, వైఎస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, మాజీ చైర్మన్ సార శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, బండారి అంజనేయులు, బేతాల నర్సింగ్‌రావు, మాజీ సర్పంచులు అబ్బసాని యాదగిరియాదవ్, మెడబోయిన వెంకటేశ్, ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు బచ్చు ప్రమోద్‌గుప్త, కోఆప్షన్‌సభ్యులు, నాయకులు, కార్య కర్తలు, ముదిరాజ్ సంఘ నాయకులు, ఆయన మిత్రులు పాల్గొన్నారు. బాలాజీ నగర్‌లోని ముదిరాజ్‌ల స్మశానవాటికలో అశ్రునయనాల మధ్య హరిశంకర్ అంత్యక్రియలు పూర్తి చేశారు.

ఏయూలో టాస్క్ నైపుణ్యతా శిక్షణ పూర్తి

ఘట్‌కేసర్, జూలై 24, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో ఆర్టిఫిషియల్ విభాగం, సీఎస్ఐ విద్యార్థి చాప్టర్, టాస్క్ సహకారంతో ఈనెల 18 నుంచి జరుగు తున్న శిక్షణ కార్యక్రమం ముగిసింది. 100 మంది విద్యార్థుల భాగస్వా మ్యంతో 'జాంగోతో పైథాన్: హర్నెసింగ్ దిపోటెన్షియల్ ఆఫ్ పైథాన్ విత్ జంగో' పేరుతో ఏయూలో ఈవెంట్ జరిగింది. ఏఐ విభాగాధిపతి ఏ.మల్లి కార్జున్‌రెడ్డి, టాస్క్ సాంకేతిక శిక్షకుడు-సెషన్ రిసోర్స్‌పర్సన్ రాకేశ్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. జంగో పరివర్తన సంభావ్యతతో పైథాన్‌పై విద్యార్థులకు లోతైన అవగాహనను కల్పించారు. కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ మల్లిఖార్జున్ అతిథిని శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు.

మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం

తలకొండల్లి,జూలై24,ప్రభాతవార్త : రంగారెడ్డి జిల్లా తలకొం డపల్లి మండలం గట్టుఇప్పలపల్లి గ్రామానికి చెందిన కానుగుల జంగయ్య మరియు మల్లయ్య మృతి చెందడం జరిగింది. గ్రామ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న తలకొండపల్లి మండల కా ంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోకూరు ప్రభాకర్‌రెడ్డి మృతుల పట్ల ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి కుటుంబ సభ్యులకు వెంటనే ఆర్థిక సాయంగా 5000 రూపా యలు మరియు 3000 రూపాయలను గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయ కులు ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రశాంతిరెడ్డి, వైస్ఎంపిపి శ్రీనివా స్‌రెడ్డి గ్రామ సీనియర్ నాయకులు మిన్నాల దేవిడ్ రేణురెడ్డి వార్డు మెంబర్ నరేందర్‌గౌడ్ ఏదుల శంకర్ చంద్రమౌళి మైసయ్య మచందర్ రాజశేఖర్ మట్ట అంజయ్య రాములు శివకుమార్ పవన్ వాల్మీకి అంజయ్య గోల్కొండ రామచంద్రి పాల్గొన్నారు.

షాలినీ మట్టాతో భేటి అవ్వండి

అందరూ ఎంతగానో ఆసక్తిగా వేచి చూస్తున్న ప్రైమ్‌డేను అమెజాన్ ఇండియా జులై 20,21న తీసుకువస్తోంది. గొప్ప డీల్స్ కొత్త విడుదలలు బ్లాక్‌బస్టర్ ఎంటర్ టైన్ మెంట్‌లను కేవలం తన వినియోగదారులకు మాత్రమేకా కుండా దేశవ్యాప్తంగా వినియోగదారులకు సంతోషాలను అందించేందుకు కట్టుబడిన అమెజాన్ ఉద్యోగులకు కూడా అపారమైన ఆనందాన్ని అందిస్తుంది.

జిహెచ్ఎంసి అధికారులతో ఎమ్మెల్యే గాంధీ సమావేశం

వివేకానందనగర్ కాలనీ, జూలై 24, ప్రభాతవార్త

శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్‌పల్లి పార్ట్ వివేకానందనగర్ కాలనీ, హైదర్‌నగర్, ఆల్విన్‌కాలనీ డివిజన్‌లలో నెలకొన్న పలు సమస్యలపై ఎమ్మెల్యే గాంధీ బుధవారం వివేకానందనగర్ కాలనీ ఆయన కార్యాలయంలో జిహెచ్ఎంసి అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అన్ని విభాగాల అధికారఉలు సమన్వయంతో పని చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలన్నారు. తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యకు స్పందించాలని తెలిపారు. ప్రజల కు కనీస అవసరాలు అయినా పారిశుధ్యం, వీధి దీపాల నిర్వ హణలో భాగంగా క్షేత్రస్థాయిలో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు డిసి కృష్ణయ్య, డిసి మోహన్‌రెడ్డి, ఇంజ నీరింగ్ విభాగం, జలమండలి, టౌన్‌ప్లానింగ్, స్ట్రీట్‌లైట్ విభా గం, శానిటేషన్ విభాగంలోని అధికారులు పాల్గొన్నారు.

సిఎం సహాయనిధితో కార్పొరేట్ వైద్యం : ప్రకాశ్‌గౌడ్

నార్సింగి, జూలై 24 ప్రభాతవార్త : సిఎం సహాయ నిధి డబ్బుల తో పేదలంతా కార్పోరేట్ వైద్యంను పొందుతున్నారని రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. బుధవారం బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లోని మద్దెల లావణ్యకు రూ.60.వేలు, నాగు ల విక్రమ్‌కు రూ.25.వేలు, బైరాగిగూడకు చెందిన రాజుకు రూ.27.వేల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర వైద్యం కోసం సీఎం సహాయ నిధి ద్వారా డబ్బులు పొంది పెద్ద జబ్బులను కార్పోరేట్ ఆసు పత్రిలో నయం చేసుకుంటుండడం ఆనందంగా ఉందన్నారు. గతంలో పేదలకు పెద్ద రోగాలు వస్తే దేవుడిపై భారం వేసి బాధ పడే వారని,ఇప్పుడు సీఎం సహాయ నిధి ఉన్నదన్న ధీమా ప్రజలలో కనిపిస్తుందన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతీ ఒక్కరికి సీఎం సహాయ నిధి కింద చెక్కులు అందజేసి, ఆదుకుంటు న్నామని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు సురేష్‌గౌడ్,పాపయ్యయాదవ్,నాగేష్‌గౌడ్, సాయిబాబా పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం

నార్సింగి, జూలై 24 ప్రభాతవార్త : బండ్లగూడ కార్పోరేషన్‌లోని బండ్లగూడ ప్రాథమిక పాఠశాలలో 12.ఏళ్ల పాటు పని చేసి బదిలీ అయిన ఉపాధ్యాయులను కార్పోరేటర్ సాగర్‌గౌడ్, స్థాని కులు ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు కిష్టయ్య, ఉపాధ్యాయులు పార్వతిదేవి, నరినసంలు, సంజీవ, ప్రియరం జనిలు 12.ఏళ్లు పని చేసి వందలాది మంది విద్యార్థులకు బోధ నలు చేశారు. ఇన్నేళ్ల తరువాత వారు బదిలీ అయి వెళ్తుండ డంతో స్థానికులు, పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సాగర్‌గౌడ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులే మంచి సమాజ నిర్మాణ కర్తలని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు భావి పౌరులైన విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు సామాజిక అంశా లను కూడా బోధించి విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పాటుప డ్డారని తెలిపారు. నిత్య విద్యార్థులుగా కొత్త విషయాలను నేర్చు కుంటూ విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోదన చేసిన ఉపాధ్యా యులకు ఋణపడి ఉంటామన్నారు. ఉపాధ్యాయులు బదిలీపై వెళ్తుంటా చాలా మంది విద్యార్థులు కంటతడి పెట్టారు.

మహేశ్వర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

సైఫాబాద్, జులై 24 ప్రభాతవార్త: ఆదాయపు పన్ను చెల్లించ కుండా ప్రభుత్వానికి గండి కొడుతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారి కుందూరు మహేశ్వర్‌రెడ్డి ఆస్తులపై తక్షణమే విచారణ జరిపి అక్రమ ఆస్తులను స్వాదీనం చేసుకోవాలని నేషనల్ సొసైటి ఫర్ హ్యూమన్ రైట్స్ ప్రతినిధులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఎస్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సొసైటి తెలుగు రాష్ట్రాల ఇంచార్జి కొండిశెట్టి సాయి తేజ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో 2019, 2020వ సంవ త్సరంలో వేసిన లేఅవుట్లకు రియల్ ఎస్టేట్ రెగ్యులరేటరీ అధారిటి (రేరా) నుంచి ఏలాంటి అనుమతులు లేకుండా మహేశ్వ ర్‌రెడ్డి వ్యాపారం చేశారని ఆరోపించారు. రిజిస్ట్రేషన్ చేసిన స్థలా లకే మళ్ళీ రిజిస్ట్రేషన్‌లు చేస్తూ సుమారు 500 కోట్లు సంపా దించి, పన్నులు చెల్లించకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టారని ఆయన ఆరోపించారు. ఆయన ఆస్తులపై ఆదాయపు పన్ను శాఖ సమగ్రంగా విచారణ జరిపించాలని సాయితేజ ప్రభు త్వాన్ని కోరారు. ఆయనపై పలు పోలీస్ స్టేషన్‌లో కేసులు ఉన్నా యని, అతనిపై పిడి యాక్టు నమోదు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సొసైటి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు ప్రశాంత్, బాధితుడు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుదాం... వనాలను పెంచుదాం : తలారి చంద్రశేఖర్

నార్సింగి, జూలై 24 ప్రభాతవార్త : అందరం కలిసి మొక్కలు నాటుదాం... వనాలను పెంచుదామని బండ్లగూడ కార్పోరేషన్ లోని ఒకటో కార్పోరేటర్ తలారి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. బుధవారం తన వార్డు పరిధిలోని పలు కాలనీల్లో ఇంటింటికి తిరిగి మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కల వల్లనే వాతావరణంలో ప్రాణవాయువు ఉందని, ఆ ప్రాణ వాయువుతోనే సృష్టిలోని ప్రాణులన్నీ మనుగడ సాగిస్తున్నాయన్నారు. గత రెండు దశాబ్దాల నుంచి పట్టణీకరణ పేరుతో పాత చెట్లను నరికేస్తూ ఆకాశహర్మ్యా లను కట్టుకుంటు న్నామన్నారు. పూర్వం ప్రతీ ఇంటి ముందు ప్రాణవాయువనిచ్చే మొక్కలుండేవని, ఇప్పుడు ప్రతీ ఇంటి ముందు ప్రాణవాయు వును తగ్గించే వాహనాలు వచ్చి చేరాయన్నారు. మనిషి తన విలాసవంతమైన జీవితంను అనుభవించేందుకు ప్రకృతిని విచ్చల విడిగా ధ్వంసం చేశాడని, దీంతో ప్రకృతిలోని ఇతర జీవులన్నీ నాశనమవుతున్నాయన్నారు. ఇతర ప్రాణులన్నీ ప్రకృతి సిద్ధం గానే జీవిస్తున్నాయని, ఒక్క మనిషి మాత్రం ప్రకృతికి విరుద్ధంగా జీవనం సాగించి తనతో పాటు ఇతర జీవరాశులన్నింటి ఉనికికి ప్రమాదం తెస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. మనం చేసిన తప్పిదంను మనమే సరి చేసుకునే అవకాశం వనమోహత్సవం ద్వారా వచ్చిందని, అందరూ ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని పెద్ద ఎత్తున మొక్కలు నాటి, సంరక్షించాలని తలారి చంద్రశేఖర్ సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు కృష్ణ సాగర్, రామాంజనేయులు, యోగేశ్వర్, అరుణ, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు సామాగ్రి పంపిణి

కంది, జులై 24, ప్రభాతవార్త: మండల కేంద్రమైన కంది గ్రామ పంచాయితీ కార్మికులకు 4 నెలలకు సంబంధించిన సబ్బులు, నూనెలులను మంగళవారం అధికారులు అందచేశారు. కార్యక్రమంలో కంది ప్రత్యేక అధికారి, ఎంపిడిఓ, ఎంపిఓ , పంచాయితీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

రైతు భీమా కొరకు దరఖాస్తులు అందచేత

న్యాల్‌కల్, జులై 24, ప్రభాతవార్త: రైతు భీమా కొరకు కొత్తగా భూములను రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతుల నుంచి వ్యవసాయ విస్తరణ అధికారులు మంగళవారం ధరఖాస్తులు స్వీకరించారు. మండల కేంద్రమైన న్యాల్‌కల్‌తో పాటు మండలంలోని రేజింతల్, మామిడ్గి, గణేశ్‌పూర్, హుసెల్లి తదితర గ్రామాల్లో రైతుల నుంచి ఏఈఓలు ధరఖాస్తులు అందుకున్నారు.

శ్రీశైలం కుటుంబానికి ఆర్థిక సహాయం

చౌటకూరు, జులై 24, ప్రభాతవార్త: 5 రోజుల క్రితం మరణించిన గంగారాం శ్రీశైలం కుటుంబాన్ని పిఆర్ఆర్ ట్రస్టు చైర్మన్ పార్కుల రామిరెడ్డి మంగళారం పరామర్శించి 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందచేశారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు వరకల రమేష్, ప్రధాన కార్యదర్శి ఆగమయ్య, యువత అధ్యక్షులు రవీందర్, మొగులయ్య, సారా రాములు, రామాగౌడ్, గోరేమియా, డమ్మీ కిట్లు, తాడిదన్‌పల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

కొండాపూర్ ఆసుపత్రిలో వైద్యులు నిత్యం అందుబాటులో ఉండాలి

-కొండాపూర్ మండల వైద్యాధికారిగా రామమణి

కొండాపూర్, జూలై24 ప్రభాతవార్త: కొండాపూర్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు నిత్యం అందుబాటులో ఉండాలని, రోగులకు ఇబ్బందులు లేకుండా వైద్య సేవలు కొనసాగించాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో సునంద అన్నారు. బుధవారం కొండాపూర్ ప్రథమిక ఆరోగ్య కేంద్రంలో కంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న రామహణిని కొండాపూర్ వైద్యశాఖ అధికారిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డిప్యూటేషన్‌పై బదిలీ చేయగా వైద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్‌వో సునంద, మండల వైద్యాధికారి రామమణిలు మాట్లాడుతూ ఆసుపత్రిలో అవసరైన మందులు, అన్ని వసతులు ఉన్నాయన్నారు. వైద్యులు, సిబ్బంది రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్యులు తేజస్వి, అఖిల, సీహెచ్‌వో లక్ష్మీనారాయణ సిబ్బంది తదితరులు ఉన్నారు.

హుస్నాబాద్ ఫైర్ ఆఫీసర్‌గా రాజయ్య

హుస్నాబాద్, జూలై 24, ప్రభాతవార్త : హుస్నాబాద్ ఫైర్ స్టేషన్ ఆఫీసర్‌గా సిహెచ్ రాజయ్య బుధవారం రోజున బాద్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన స్టేషన్ పరిధిలో ఎలాంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా చూసుకోవడంతో పాటు ప్రమాదాలు సంబవిస్తే వెంటనే చేరుకుని ప్రాణ,ఆస్థి నష్టం జరగకుండా కృషి చేస్తామన్నారు. ప్రజలకు అగ్ని మాపక సహాయం ఎప్పుడు కావాలన్నా నేరుగా లేదా 8712699256నంబర్ లేదా 101 టోల్ ఫ్రీ నంబర్లకు సమాచారం అందించి తమ సేవలను వినియోగించుకోవాలన్నారు.అయితే రాజయ్య గతంలో హుజురాబాద్ ఫైర్ ఆఫీసర్‌గా పని చేసి బదిలీపై హుస్నాబాద్‌కు వచ్చినట్లు సూచించారు.

శ్రీమహంకాళీ బోనాల జాతరకు సర్వం సిద్ధం

హైదరాబాద్, జులై 24 ప్రభాతవార్త:

అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి ఆధ్వర్యం లో ఈ నెల 28, 29 తేదీలలో అంబర్ పేట లోని శ్రీమహాంకాళీ దేవాలయం ఆషాడ మా సం బోనా ల ఉత్సవాలను ఘనంగా నిర్వహిం చడానికి సర్వం సిద్ధంగా ఉన్నాయని సమితి నాయకులు తెలిపారు. ఈ మేరకు బుధవారం దేవాలయం ప్రాంగణంలో సమితి ముఖ్య సలహాదారు కె.దుర్గాప్రసాద్‌రెడ్డి, ఛైర్మన్ పింజాల జ్ఞానేశ్వర్‌గౌడ్, వైస్-ఛైర్మన్ గడ్డం లక్ష్మణ్‌గౌడ్, అధ్యక్షుడు వై.శంకర్‌గౌడ్ మాట్లా డు తూ నగరంలో పురాతనమైన ఆలయాల్లో ఈ శ్రీమ హాంకాళీ అ మ్మవారి దేవాలయం ఒకటన్నారు. ఈ అలయంలో బోనాల జాతర ఉత్సవాలను అత్యంత వైభవంగా కన్నుల పండువగా నిర్వహించడా నికి అన్ని ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ ఉత్స వాల్లో హార్యా నారాఫ్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రే య, కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు కొండ సురేఖ, పొన్నం ప్రభాకర్, ఎమ్మె ల్యే కాలేరు వెంకటేష్, పార్లమెంట్ మాజీ సభ్యుడు వి.హను మంత రావు, మందడి అంజన్‌కుమార్‌యాదవ్, స్థానిక కార్పోరేటర్లు పాల్గొంటారని వారు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవా రి కృపకు పాత్రులు కావాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సమితి ప్రతినిధులు రంగంపల్లి రాజు, బి.మల్లికార్జున్‌గౌడ్, సుధాకర్, కిషోర్, గడ్డం శ్రీధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో తెలంగాణకు మొండి చెయ్యి

సైఫాబాద్, జులై 24 ప్రభాతవార్త: కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మా లా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి మొండి చేయ్యి చూపించారని భారత జాతీయ లోకదళ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకట రాజేశ్వర్‌రావు ఆరోపిం చారు. బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి ఏలాంటి నిధులు, ప్రాజెక్టు లు, కొత్త పథకాలు కేటాయించకుండా రాష్ట్రంలోని నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజలను తీవ్ర నిరాశకు గురిచేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్ప టికైనా బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి మరిన్ని నిధులు, ప్రాజెక్టులు, సంక్షేమ పథకాలు కేటాయిం చాలని ఆయన డిమాండ్ చేశారు.

అనంతసేనారెడ్డిని సత్కరించిన న్యాయవాదులు

ముషీరాబాద్, జూలై 24, ప్రభాతవార్త: గనులు మరియు పరిశ్రమలశాఖ ప్రభుత్వ ప్లీడర్‌గా నియమి తులైన సీనియర్ న్యాయవాది ఏ.అనంతసేనారెడ్డిని తెలంగాణ న్యాయవాదులు ఘనంగా సత్కరిం చారు. బుధవారం అనంతసేనారెడ్డిని కలిసిన న్యాయవాదుల బృందం ఆయనను శాలువాతో సత్క రించి, అభినందనలు తెలియచేశారు. ఈ సందర్భంగా తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ గనులు మరియు పరిశ్ర మలశాఖ ప్రభుత్వ ప్లీడర్‌గా మా అందరికీ ఆత్మీయ మిత్రులు, సీనియర్ న్యాయవాది, బార్ కౌన్సిల్ సభ్యులు అయిన అనంతసేనారెడ్డి నియమితుల వటం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు జి.సుధాకర్‌రెడ్డి, భాస్కర్, కే.నాగేశ్వర్‌రెడ్డి, విజయ్‌రామ్, ప్రభాకర్, రమేష్‌రెడ్డి, శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

28న అక్కన్న మాదన్న దేవాలయ బోనాలు

ముషీరాబాద్, జూలై 24, ప్రభాతవార్త: ఈనెల 28వ తేదీ పాతబస్తీలోని అక్కన్న మాదన్న దేవాలయ సింహవాహిని అమ్మవారికి ఆషాఢం బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని ఆలయ కార్యదర్శి జోగిందర్‌సింగ్ తెలిపారు. బుధవారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని టీడీపీ కార్యాలయంలో టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబాకు బోనాల ఆహ్వానపత్రికను ఆయన స్వయంగా అందచేసి బోనాలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ ఎంతో మహిమాన్వితమైన సింహవాహిని అమ్మవారి బోనాల ఉత్సవాలకు భక్తులు వేలాదిగా తరలివ స్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సికిం ద్రాబాద్ ప్రధాన కార్యదర్శి పి.బాల రాజ్‌గౌడ్, ఎస్. ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

డా. యార్లగడ్డ లక్ష్మీప్రసాద్‌కు సినారె పురస్కార ప్రదానం

రవీంద్రభారతి, జులై 24 ప్రభాతవార్త : డా. సినారె వ్రాసిన సినీగీతాలు వినిపిస్తున్నంతకాలం ఆయన సాహిత్య శకం ముగింపు ఉండదని విశ్రాం త ఐఎఎస్ అధికారి, తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి అన్నారు. నారాయణరెడ్డి కలం ఎంత శక్తివంతమైనదో గళం సమ్మోహనకరమైనదని కీర్తించారు. తెలుగుభాషకి, సాహితీ సాంస్కృతికరంగానికి ఎత్తిన జయపతాక సినారె అన్నారు. ఆచార్య సినారె, ఆచార్య లక్ష్మీప్రసాద్‌లు ఇద్దరూ ఆచార్యులు, అధికారభాషా సంఘం, రాజ్యసభ సభ్యులని, సాహితీమూర్తులు గా వెలుగొందుతున్నవారని, సినారె సాహిత్య పుర స్కారం లక్ష్మీప్రసాద్‌కు ఇవ్వడం ఎంతో సబబుగా ఉందని అంటూ ఎంపికచేసిన ఎం.కె.రామును అభి నందించారు. డా. ఎం.కె.రాము స్వాగతోపన్యాసం లో డా. సినారె సుమారు 8దశాబ్దాలపాటు తెలుగు సాహిత్య సాంస్కృతికరంగాలను తన కుడిచేత్తో తిరుగులేనట్లు నడిపించిన మహోన్నత జ్ఞానపీఠి, సాంస్కృతిక సాహిత్య సింహం డా. సినారె అని కొనియాడారు. మహాకవి, జ్ఞానపీఠ పురస్కార గ్ర హీత డా. సి.నారాయణరెడ్డి 93వ జయంతిని పుర స్కరించుకొని రసమయి సంస్థ ఆధ్వర్యంలో నాం పల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డా. కె.వి.రమణాచారి విశిష్ట అతిథులు డా. సముద్రాల వేణుగోపాలాచారి, రమ్యారావు, సంస్థ అధ్యక్షుడు డా. ఎం.కె.రాము, నిర్వహకురా లు ఎం.కె.ఆర్.ఆశాలత తదితరులతో కలిసి డా. యార్లగడ్డ లక్ష్మీప్రసాద్‌ను ఘనంగా సన్మానించి డా. సినారె పురస్కారం ప్రదానంచేసి శుభాభినందనలు తెలియజేశారు. సభకుముందు ప్రముఖ వర్ధమాన గాయకులచే డా. సినారె ప్రజాదరణ పొందిన గీతా ల సుమధురగానం వీనులవిందుగా విచ్చేసిన అశే ష ప్రేక్షకులను అలరించింది.

తుర్కవడగామ్‌లో చోరీ

కంగ్టి, జూలై 24 ప్రభాతవార్త: కంగ్టి మండల పరిధిలోని తుర్కవడగామ్ గ్రామ శివారులో కింది దొడ్డి శరణప్ప పోలంలో ఉన్న వ్యవసాయ బోర

మాట్లాడుతున్న బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సంపత్‌రెడ్డి

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి మొండిచేయి చూపడం సరికాదు

సిద్దిపేట అర్బన్, జూలై 24,ప్రభాతవార్త : రాష్ట్రంలో అధికార పార్టీతో సమానంగా ఎంపి సీట్లు ఉండి..ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా..రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో మొండి చేయి చూపడం సరికాదని సిద్దిపేట పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి మండిపడ్డారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. 18 సార్లు ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులనుఈ ఎటకలిశామని..రాష్ట్రానికి రావాల్సిన నిధులు తీసుకొస్తున్నామని డబ్బాలు కొట్టిను సిఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడు ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా ఎపి, బీహార్ రాష్ట్రాలకు మాత్రమే అనుకూలంగా ఉందన్నారు. పక్క రాష్ట్రం ఎపికి రూ. 15 వేల కోట్లు ఇచ్చి తెలంగాణకు ఒక్క రూపాయి ఇవ్వకపోవడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఉన్న ఇద్దరు మంత్రుల, అరుగురు ఎంపిలు పార్లమెంటులో రాష్ట్రానికి బడ్జెట్‌లో జరిగిన అన్యాయాన్ని ప్రశ్నించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రంపై బిజెపి అనాటి నుంచి నేటి వరకు సవతితల్లి ప్రేమ చూపుతుందన్నారు. ఇప్పటకైనా బడ్జెట్ సవరించి రాష్ట్ర అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు శ్రీనివాస్‌గౌడ్,మెరుగు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి : మున్సిపల్ కమిషనర్

మొక్కలు నాటుతున్న మున్సిపల్ కమిషనర్ కె.ప్రసన్నరాణి

సిద్దిపేట అర్బన్, జూలై 24, ప్రభాతవార్త : వనమహోత్సవలో ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి సంరక్షించాలని మున్సిపల్ కమిషనర్ కె.ప్రసన్నరాణి అన్నారు. సిద్దిపేటలోని కోమటిచెరువు నెక్లెస్ రోడ్డుపైన మొక్కలు లేని ఖాళీ స్థలంలో బుధవారం గులాబీ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ వనాలు,మానవాళి వరాలన్నారు. సిద్దిపేట పట్టణం పచ్చదనంతో విలసిల్లుతుందని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి కాపాడాలన్నారు. అనంతరం వర్మీ కంపోస్ట్ యార్డులో తడి చెత్త ద్వారా తయారవుతున్న ఎరువును మొక్కలకు వేశారు.కార్యక్రమంలో శానిటరీ చిన్స్‌పెక్టర్ మాధవి, డాక్టర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఘన సన్మానం

ఉపాధ్యాయులను సన్మానించిన దృశ్యం

కొండపాక, జూలై 24, ప్రభాతవార్త : కుకునూరుపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు బుధవారం సామాజిక కార్యకర్త పొల్కంపల్లి నరేందర్ ఆధ్వర్యంలో శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఉపాధ్యాయులే దేశానికి దశ,దిశ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మల్లం ఐలయ్య, హెచ్ఎం బి. సత్తయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా రాయవరం ప్రాథమిక పాఠశాలలో పని చేసి ప్రమోషన్, బదిలిపై వెళ్లిన ఉపాధ్యాయులను బుధవారం పాఠశాలలో హెచ్ఎం కె.మంజుల ఆధ్వర్యంలో ప్రమోషన్‌పై వెళ్లిన జి.వెంకట్, కిరణ్‌లతోపాటు బదిలీపై వెళ్ళిన ఎన్ఎండి మహబూబ్‌పాషా, సిహెచ్ క్రిష్ణ, జి. పోచయ్యలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజ్రశ్రీ, అశోక్, స్వామి, శారదా, సిలర్‌పి కనకయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, బిసీ హాస్టల్‌లకు సొంత భవనాలు

మంజూరు చేయాలి : బత్తుల శంకర్‌బాబు

విద్యార్థులతో కలసి భోజనం చేస్తున్న బిజెపి నాయకులు

హుస్నాబాద్, జూలై 24, ప్రభాతవార్త : హుస్నాబాద్‌లోని ఎస్‌సి,ఎస్టి హాస్టల్‌లకు ప్రభుత్వం వెంటనే స్వంత భవనాలు మంజూరు చేయాలని బిజెపి ఎస్సి మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తుల శంకర్‌బాబు డిమాండ్ చేశారు.మంగళవారం రాత్రి పార్టీ శ్రేణులతో కలసి ఎస్సి,బిసి హాస్టల్‌లను సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వారితో కలిసి భోజనం చేసి మాట్లాడుతూ విద్యార్థులకు హాస్టల్‌లలో నాణ్యత లేని భోజనం పెడుతున్నారని మండిపడానడరు. హుస్నాబాద్ చుట్టు పక్కల ప్రాంతాల నుండి గతంలో హాస్టల్‌లలో 100శాతం విద్యార్థుల సంఖ్య ఉండేదని,బిఆర్ఎస్,కాంగ్రెస్ ప్రభుత్వాలు విద్యార్థుల జీవితాల పట్ల నిర్లక్ష్యం వహించడం వల్లే ఈ సంఖ్య పడిపోయిందన్నారు.హాస్టల్ విద్య నిరుపేద దళిత,బిసి వర్గాలకు అందని ద్రాక్షలా మిగిలిపోయిందన్నారు.ఇప్పటికైనా విద్యార్థుల పట్ల ప్రభుత్వం శ్రద్ధ పెట్టి వారికి మంచి ఆహారంతో పాటు నాణ్యమైన విద్యనందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాస్,ఉపాధ్యక్షులు రాంప్రసాద్, కోశాధికారి ఆకోజు అరుణ్, కిషోర్, రాజేందర్, శ్రీనివాస్, అనంతరస్వామి తదితరులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో జాగ్రత్తలు వహించాలి : ఎస్ఐ

హుస్నాబాద్, జూలై 24, ప్రభాతవార్త : డ్రైవర్లు విధి నిర్వహణలో జాగ్రత్తలు వహించాలని ఎస్ఐ తోట మహేష్ అన్నారు. బుధవారం హుస్నాబాద్ బస్‌డిపోలో డిపో మేనేజరు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రమాదరహిత వారోత్సవాల ప్రారంభోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్ఐ డిఎంతోకలసి మాట్లాడుతూ ప్రయాణికులకు వారి గమ్యస్థానాలకు చేరవేసే అతిపెద్ద సంస్థ ఆర్టిసి అన్నారు.డ్రైవర్లు విధి నిర్వహణలో జాగ్రత్తలు పాటించడంతో పాటు ప్రయాణికులకు క్షేమంగా వారి గమ్యస్థానాలకు చేర్చాలని,వర్షాకాలంలో డ్రైవర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు.ఈ కార్యక్రమంలో మెకానికల్ సూపర్‌వైజర్, సూపర్వైజర్లు,డ్రైవర్లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్ఐ మహేష్

రాష్ట్రానికి కేంద్రం బడ్జెట్‌లో రిక్తహస్తం

ఎఫ్‌డిసి చైర్మన్ మాజీ వంటేరు ప్రతాప్‌రెడ్డి

మాట్లాడుతున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, జూలై 24 (ప్రభాతవార్త): బడేభాయ్ మోడి, చోటేభాయ్ రేవంత్‌రెడ్డి ఇద్దరి వల్ల తెలంగాణ రాష్ట్రం దివాలా తీసిందని మాజీ ఎఫ్‌డిసి చైర్మన్, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి విమర్శించారు. బుధవారం గజ్వేల్‌లోని క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రెండు జాతీయ పార్టీలు కలిసి తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం నుండి ఒక్క రూపాయి బడ్జెట్ తీసుకురాలేదని, చేతగాని ఎంపిలు పార్లమెంట్‌లో మాట్లాడకపోవడం సిగ్గుచేటన్నారు. ఎనిమిది మంది కాంగ్రెస్ ఎంపిలు, ఎనిమిది మంది బిజెపి ఎంపిలు, ఒక ఓవైసి ఎంపిఉన్నా పార్లమెంట్‌లో రాష్ట్రం కోసం మాట్లాడే వ్యక్తి లేకపోవడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఓటుకు నోటు కేసు విషయంలో మోడితో దోస్తానా చేస్తున్నారని, ఎప్పుడు కుర్చీ పోతుందనే భయంతోనే పాలన కొనసాగిస్తున్నారన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఇద్దరు ఎంపిలతో రాష్ట్రాన్ని సాధించారని గుర్తుచేశారు. నరేంద్రమోడి బడ్జెట్‌లో బీహార్, ఆంధ్ర ప్రదేశ్‌కు మాత్రమే నిధులు మంజూరు అయ్యాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ఎంపిలు బయ్యారం ఉక్కు, స్టీల్ ప్లాంట్ కొరకు మాట్లాడలేదని, ఆంధ్ర ప్రదేశ్ ఎంపిలు పోలవరంకు రూ.50వేల కోట్ల నిధులు సాధించారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్‌కు ఎందుకు ఓటు వేశామని అనుకుంటున్నారని, కాంగ్రెస్ పాలనలో రైతులు, యువకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారన్నారు. కాంగ్రెస్ వచ్చిన తర్వాత రాష్ట్రం పూర్తిగా దివాలా తీసిందని అన్నారు. రేవంత్‌రెడ్డి మూసీనది ప్రక్షాళన కోసం లక్షా 50వేల కోట్ల నిధులు ఖర్చు పెట్టడానికి ముందున్నారని, 80వేల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మిస్తే ప్రాజెక్టు పనికిరాదన్నప్పుడు మూసీ నదికి లక్షా 50వేల కోట్లు అవసరా అన్నారు. మాటల తూటాలతో రేవంత్‌రెడ్డి పాలన చేస్తున్నారని, ఏడు నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలు అసంతృప్తితో ఉన్నారన్నారు. రైతుబందు పథకం కింద 7,400 కోట్లు మాజీ ముఖ్యమంత్రి కేటాయిస్తే వాటిని రుణమాఫీకి మళ్ళించారని, రైతులను మోసం చేస్తున్న ఏకైక వ్యక్తి రేవంత్‌రెడ్డి అన్నారు. హరీష్ రావుపై విమర్శలు మానుకోవాలని, ఆరు గ్యారంటీలు, 13 హామీలు, రూ.2 లక్షల రుణమాఫీ చేస్తే హరీష్‌రావు రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజలపై, రైతులపై, అభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి. రాజమౌళి, జెడ్‌పిటిసి పంగ మల్లేశం, మాజీ ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, జగదేవ్‌పూర్ మండల అధ్యక్షుడు పనగట్ల శ్రీనివాస్‌గౌడ్, స్థానిక కౌన్సిలర్లు అత్తెల్లి శ్రీనివాస్, గుంటుకు రాజు, కిషన్‌రెడ్డి, సర్పంచ్‌లు దయాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జాఫర్ ఖాన్, కిరణ్‌గౌడ్, మాజీ ఎంపిటిసి కవిత శ్రీనివాస్‌రెడ్డి, ఎక్బాల్, కల్యాణ్‌కార్ నర్సింగరావు, గొడుగు స్వామి, రఘుపతిరెడ్డి, అహ్మద్, పాల రమేష్‌గౌడ్, ఆంజనేయులు, బింగి మల్లేశం, అబ్దుల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ దాఖలు చేస్తున్న తలకొక్కుల దుర్గాప్రసాద్

పద్మశాలి సంఘం అభివృద్ధికి కృషి చేస్తా

-అధ్యక్షునిగా నామినేషన్ దాఖలుచేసిన తలకొక్కుల దుర్గాప్రసాద్

గజ్వేల్, జూలై 24 (ప్రభాతవార్త): గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పద్మశాలి సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని సంఘం మాజీ అధ్యక్షుడు తలకొక్కుల దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ పట్టణంలో ర్యాలీ నిర్వహించి ఆచార్య కొండాలక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పద్మశాలి సంఘం అధ్యక్ష పదవికి గానూ దుర్గాప్రసాద్ పద్మశాలి సంఘ భవనంలో నామినేషన్ దాఖలు చేశారు. అలాగే ఉపాధ్యక్ష పదవికి తుమ్మ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా గాడిపల్లి విజయ్‌కుమార్, కోశాధికారిగా సూరం లింగం, సంయుక్త కార్యదర్శిగా దేవసాని వాసుదేవ్‌లు నామినేషన్ వేశారు. ఈసందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ రాబోయే మూడు సంవత్సరాల కాల పరిమితిలో తనను అధ్యక్షునిగా గెలిపిస్తే పద్మశాలి సమాజానికి అందుబాటులో ఉంటూ ఫంక్షన్‌హాల్‌లో మిగిలిపోయిన పనులను పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

-జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్

ములుగు, జూలై 24 (ప్రభాతవార్త): పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా ఉంటారని, సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ తెలిపారు. బుధవారం ములుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, అంగన్వాడీ కేంద్రాన్ని అకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి ఆరోగ్య కేంనరదాల్లో నిర్వహిస్తున్న ఆరోగ్య కార్యక్రమాల పనితీరుపై మరియు సీజనల్ వ్యాధుల నివారణ చర్యలపై ఆరోగ్య సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లాలో వర్షాలు కురుస్తున్న క్రమంలో సీజనల్ వ్యాధులు విజృంభించే ప్రమాదం ఉందని, వాతావరణంలో వచ్చే మార్పుల వల్ల పరిసరాల పరిశుభ్రత లోపించడం, నీరు కలుషితం కావడం, మురికి కాల్వల్లో నీరు ఉండడంతో దోమలు, ఈగలు వృద్ధి చెంది అంటు వ్యాధులు వేగంగా విస్తరించే అవకాశం ఉందని, ప్రతి ఆరోగ్య కేంద్రంలో రాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లను ఏర్పాటు చేశామని తెలిపారు. ఆరోగ్య సిబ్బంది గ్రామాలకు వెళ్ళి ఫీవర్ సర్వే నిర్వహించాలని, జ్వరంతో బాధపడుతున్న వారిని గుర్తించి వారి నుండి రక్త నమూనాలు సేకరించి చికిత్స అందించాలని తెలిపారు. అవసరం ఉన్న గ్రామాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రైడే పాటించాలని, సిబ్బంది పాఠశాలల్లో విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, ఐపి, ఓపి సంఖ్య పెంచాలని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పనితీరును మెరుగుర్చుకోవాలని తెలిపారు. అనంతరం ఆరోగ్యకేంద్రం పరిసరాలను పర్యవేక్షించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్, వైద్యాధికారి అఖిల, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బిజెపికి ఓట్లు వేస్తే తెలంగాణకు అన్యాయం

-ఎంపిటిసిల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు కృష్ణయాదవ్

మర్కుక్, జూలై 24 (ప్రభాతవార్త): ప్రజలు బిజెపిని నమ్మి ఓట్లు వేసి ఎనిమిది ఎంపి స్థానాలను గెలిపిస్తే మంగళవారం ప్రకటించిన బడ్జెట్‌లో తెలంగాణ పేరు లేకపోవడం బాధాకరమని ఎంపిటిసిల ఫోరం మర్కుక్ మండల మాజీ అధ్యక్షుడు కృష్ణయాదవ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని దామరకుంటలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ అనే పదం లేకుండా బడ్జెట్ ప్రకటించడం సిగ్గుచేటన్నారు. బీహార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కోసమే ప్రత్యేకంగా బడ్జెట్ సమావేశాలు కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు ఉందని ఎద్దేవ చేశారు. రాష్ట్రం నుండి ఎనిమిది మంది ఎంపిలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ రాష్ట్రానికి బడ్జెట్ కేటాయించకపోవడం పట్ల కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు బడ్జెట్‌పై మాట్లాకపోవడం సరికాదని పేర్కొన్నారు. రాష్ట్రానికి బడ్జెట్ తెస్తారా మంత్రి పదవులకు రాజీనామా చేస్తారా అని విమర్శించారు.

సంత నిర్వహణకు స్థలాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ నర్సయ్య

ఐసిడిఎస్ గోదాం వద్ద సంత ఏర్పాటు

గజ్వేల్, జులై 24 (ప్రభాతవార్త): గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో రోజురోజుకు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుండడంతో బుధవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ నర్సయ్య, గజ్వేల్ సిఐ సైదా, ట్రాఫిక్ సిఐ మురళి, మార్కెట్ కార్యదర్శి జాన్‌వెస్లీ ఆధ్వర్యంలో ప్రతి బుధవారం జరుగుతున్న సంతను సంగాపూర్ రోడ్డుకు తరలించేవిధంగా ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరాపార్కు చౌరస్తా నుండి కోటమైసమ్మ వరకు, అలాగే బస్టాండ్ వరకు విపరీతమైన ట్రాఫిక్ ఉంటుందని దీని వల్ల ప్రయాణీకులకు ఇబ్బంది కలుగుతుందని అన్నారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది కలుగకుండా సంగాపూర్ రోడ్డులోని ఐసిడిఎస్ గోదాం వద్దకు సంతను మార్చడం జరిగిందని తెలిపారు.

బడ్జెట్‌లో తెలంగాణపై సవతి తల్లి ప్రేమ

-యువజన కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సర్దార్‌ఖాన్



మాట్లాడుతున్న సర్దార్‌ఖాన్

గజ్వేల్, జూలై 24 (ప్రభాతవార్త): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రాన్ని విస్మరించడం చూస్తుంటే తెలంగాణపై మోడి ఆలోచన విధానం ఏమాత్రం మారలేదని రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి సర్దార్‌ఖాన్ ఎద్దేవ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లతో పాటు మరో ఆరు మంది ఎంపిలు ఉన్నా సైతం ఒక్క రూపాయి బడ్జెట్ కేటాయించకపోవడం సరైందికాదన్నారు. ఎంపిలతో పాటు కేంద్ర మంత్రులు సైతం బడ్జెట్‌కు నిరసనగా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి కుర్చీని కాపాడుకోవడానికి ఆంధ్రప్రదేశ్, బీహార్ రాష్ట్రాలకు బడ్జెట్‌లో అధిక ప్రాధాన్యత ఇచ్చి ఇండియా కూటమి అధికారంలో ఉన్న రాష్ట్రాలకు బడ్జెట్‌ను విస్మరించడం దేశ ప్రజలు గమనిస్తున్నారన్నారు. మోడి ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలపై ప్రజలు తిరగబడే రోజు దగ్గరలో ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ డైరెక్టర్ కుంట్ల లక్ష్మారెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకుడు దప్పు గణేష్ తదితరులు ఉన్నారు.

గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి

బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్

చిన్నశంకరంపేట, జూలై 24,ప్రభాతవార్త: స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ అన్నారు. బుధవారం నాడు చిన్నశంకరంపేట పట్టణంలో మండలాధ్యక్షుడు పోగుల రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో పార్టీ అధికార ప్రతినిధి నందారెడ్డితో కలిసి పాల్గొన్నారు. కార్యకర్తలంతా సమిష్టిగా గెలుపు కోసం కృషి చేయాలన్నారు. రైతుల అభ్యన్నతే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలో కష్టపడిన కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసాపై పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం రైతులందరికి రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి, జిల్లా నాయకులు అశోక్,దశరథం, నరేందర్‌రెడ్డి, మంజూల, మహేష్, శంకర్,స్వామి, నరేష్, మదు, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

సిసి రోడ్డు నిర్మాణానికి నిధుల కొరత

-మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య

గజ్వేల్, జూలై 24 (ప్రభాతవార్త): గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలోని 3వ వార్డు లో నిధుల కొరతతో సిసి రోడ్డు నిర్మాణంలో జాప్యం జరిగిందని మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య పేర్కొన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 3వ వార్డులోని అంగడి బజార్‌లో సిసి రోడ్డు లేదని వార్డు ప్రజలు మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకువస్తే గతంలో వచ్చిన నిధులతో కొన్ని వార్డుల్లో సిసి రోడ్లను పూర్తిచేశామని, అండర్ డ్రైనేజీ పనుల ఆలస్యం వల్ల 3వ వార్డులో ఉన్న ప్రధాన అంగడి బజార్ రోడ్డులో సిసిరోడ్డు వేయలేకపోయా మని తెలిపారు. సిసి రోడ్డు నిర్మాణం గురించి పై అధికారులకు నివేదిక పంపించామని, నిధులు మంజూరు కాగానే సిసి రోడ్డును నిర్మిస్తామని తెలిపారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకో వాలని వార్డులో కలియ తిరుగుతూ ఇంటింటికి అవగాహన కల్పించారు. ప్రతి శుక్రవారం నీటి నిల్వ లేకుండా అన్ని వార్డుల్లో డ్రైడే ఫ్రైడే నిర్వహించాలని మెప్మా సీవో సరిత, ఆర్‌పిలకు తెలిపారు.

మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా పడుతున్న వర్షం కారణంగా రోడ్లపై నీరు నిల్వ ఉన్న వార్డులను పరిశీలించడంతో పాటు వెంటనే మరమ్మతు చేయాలని సంబంధిత ఏఈ శ్రీధర్‌రెడ్డిని ఆదేశించారు. అదేవిధంగా డ్రైనేజీ సమస్య ఉన్న చోట పైపుల ద్వారా నీటి నిల్వ లేకుండా చేయడం జరిగిందని, ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆయన వెంట వార్డు కౌన్సిలర్ మర్కంటి వరలక్ష్మి కనకయ్య, ఏఈ శ్రీధర్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకుడు మర్రి స్వామి, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

3వ వార్డులో గుంతలుగా మారిన రోడ్డును పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ నర్సయ్య

సర్వేయర్ లేక ఇబ్బందులపడుతున్న రైతులు

హుస్నాబాద్, జూలై 24, ప్రభాతవార్త : హుస్నాబాద్ నియోజకవర్గంలోని అక్కన్నపేట మండలాలనికి సర్వేయర్ లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ముదిరాజ్ సంఘం హుస్నాబాద్ నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు పెండల ఐలయ్య మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పూర్తి స్థాయి సర్వేయర్ లేకపోగా హుస్నాబాద్ సర్వేయర్ రెండు మండలాలు చూసుకోవడం వల్ల రైతుల సమస్యలు ఎక్కడికక్కడే ఆగిపోతున్నాయన్నారు.అంతే కాకుండా నిర్మాణంలో ఉన్న గౌరవెల్లి ప్రాజెక్టులో నిర్వాసితులైన అనేక మందికి పరిహారం అందక చూస్తుండగా మరి కొంత మంది తమ భూముల హద్దులు లేక అవస్థలు పడడంతో పాటు గోడవలు జరుగుతున్నాయన్నారు. ఈవిషయంపై మంత్రి దృష్టిసారించి సర్వేయర్‌ను కేటాయించాలని కోరారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

మెప్మ సిద్దిపేట జిల్లా ప్రాజెక్టు మేనేజరు హన్మంతరెడ్డి

హుస్నాబాద్, జూలై 24, ప్రభాతవార్త : మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని మెప్మ సిద్దిపేట జిల్లా ప్రాజెక్టు మేనేజరు హన్మంతరెడ్డి అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న, కమిషనర్ ఆధ్వర్యంలో మహిళా శక్తి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హన్మంతరెడ్డి మాట్లాడుతూ మహిళలు ఆసక్తిగల రంగాలలో వ్యాపారపరంగా అభివృద్ధి చెందేందుకు బ్యాంకుల నుండి రూ 1లక్ష నుండి 20లక్షల వరకు రుణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.ఈ అవకాశాన్ని మహిళలు సద్దినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్,మెప్మ టిఎమ్‌సి ముత్యాల రాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు కలిగిన పండగ బోనాల పండగ

పాఠశాలలో బోనాల వేడుకల దృశ్యం

హుస్నాబాద్, జూలై 24, ప్రభాతవార్త : ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు కలిగిన పండగ బోనాల పండగ అని ప్రిన్సిపాల్ బుర్ర రాజేందర్ అన్నారు. బుధవారం పట్టణంలోని కేరళ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఆషాడ మాసం సందర్భంగా బోనాల పండగ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శక్తిమాత, పోతురాజు వేషాలతో అందరిని అలరించారు. విద్యార్థులే స్వయంగా చేసిన బోనాలను పోచమ్మతల్లికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ నేపథ్యంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర బోనాలకు మంచి గుర్తింపు ఉందని,ఈ సంప్రదాయాలను విద్యార్థులకు చిన్నతనం నుండి నేర్పించాలనే ఉద్దేశ

మోడి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న గోదావరి అంజిరెడ్డి

మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం

సంగారెడ్డి టౌన్, జూలై 24, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్ బడుగుబలహీన వర్గాల అణగారిన ప్రజల బడ్జెట్‌గా ఉందని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి కితాబు ఇచ్చారు. మంగళవారం సంగారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రధాన మంత్రి నరేంద్ర మోది చిత్రపటానికి పార్టీ నాయకులతో కలిసి ఆమె పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతరావు కులకర్ణి, మాణిక్‌రావు, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ రాజుగౌడ్, జిల్లా కార్యాలయ కార్యదర్శి దోమల విజయకుమార్, కౌన్సిలర్లు మందుల నాగరాజు, కసిని వాసు, పట్టణ అధ్యక్షులు ద్వారకా రవి, నల్ల నరసింహారెడ్డి, నర్సారెడ్డి, అసెంబ్లి కన్వీనర్ విష్ణు వర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్ గుప్తా, శ్రీపతిరావు, మీనా గౌడ్, తేజస్విని, అజయ్, శివ, శ్రీనివాస్‌రెడ్డి శివగోల నాగరాజ్, గోవింద్ బాబా, చారి, సాయిరెడ్డి, లవన్, మైపాల్, లక్ష్మి, లింగమూర్తి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు దోసపల్లి బోనాలకు ఆహ్వానం

ఎమ్మెల్యే సంజీవరెడ్డికి ఆహ్వాన పత్రికను అందచేస్తున్న దోసపల్లి గ్రామస్థులు

మనూర్, జూలై 24, ప్రభాతవార్త: మండలంలోని దోసపల్లి గ్రామంలో ఈ నెల 28వ తారీఖు ఆదివారం ఆషాడ మాసాన్ని పురష్కరించుకుని గ్రామ దేవతలకు బోనాల కార్యక్రమానికి హాజరు కావాలని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడికి యువ నాయకులు బిరాదర్ దత్తు మంగళవారం ఆహ్వాన పత్రికను అందచేశారు. బోనాల కార్యక్రమానికి హాజరవుతానని ఎమ్మెల్యే అన్నారని దత్తు పేర్కొన్నారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

-పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు సురేష్

మాట్లాడుతున్న సురేష్

సంగారెడ్డిటౌన్, జూలై 24, ప్రభాతవార్త: ప్రజాపాలనలో అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు ఎం సురేష్ అన్నారు. విద్యా రంగానికి 30శాతం అధిక నిధులు కేటాయించాలని, పెండింగ్ స్కాలర్‌షిప్ ఫీజు రియాంబర్స్‌మెంట్ 8వేల కోట్ల బకాయిలను విడుదల చేయాలని చలో అసెంబ్లి కార్యక్రమానికి పిడిఎస్‌యు రాష్ట్ర కమిటి పిలుపుతో హైద్రాబాద్ బయలు దేరిన సందర్భంగా అర్ధరాత్రి సంగారెడ్డి పట్టణంలో కొత్త బస్టాండ్ వద్ద అక్రమంగా అరెస్టులు చేయడం తగదని హెచ్చరించారు. అసెంబ్లి సమావేశాల్లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని, విద్యా రంగానికి పెద్దపీట వేయాలని సురేష్ డిమాండ్ చేశారు. అరెస్టు అయిన వారిలో పిడిఎస్‌యు డివిజన్ నాయకులు సిద్దు, ఆకాష్, సమీ, శివ తదితరులు ఉన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం : మాజీ ఎమ్మెల్యే

జోగిపేట, జూలై 24, ప్రభాతవార్త: బడ్జెట్‌లో తెలంగాణకు నిధులు కేటాయించకుండా కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేసిందని అందోలు ఎమ్మెల్యే చంటి క్రాంతికిరన్ విమర్శించారు. బుధవారం జోగిపేటలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు బడ్జెట్ సమావేశాల్లోనే పట్టుబట్టాలని, తెలంగాణకు నిధుల కేటాయింపు జరిగేవరకు నిరసన తెలపాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా తమ అధినేత కేసిఆర్ ఏలాంటి పిలుపు ఇచ్చినా, అందుకు తాము సిద్దంగా ఉన్నామని ఆయన పేర్కొన్నారు. అంతకు ముందు పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కటచేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బిఆర్ఎస్ నాయకులు పి.జైపాల్‌రెడ్డి, డి.బి.నాగభూషణం, హెచ్.రామాగౌడ్, చాపల వెంకటేశం, సార శ్రీధర్, పెండ గోపాల్, పుర్ర సంతోష్, పత్తి వీరేశం పాల్గొన్నారు.

జోగిపేటలో ఇంటింటికీ మొక్కల పంపిణీ

మొక్కలు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్లు

జోగిపేట, జూలై 24, ప్రభాతవార్త: వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా బుధవారం అందోలు-జోగిపేట మున్సిపాలిటీపరిధిలోని 10,11, 12,13 వార్డులలో మొక్కలను పంపిణీ చేశారు. ఇంటింటికీ మొక్కలను పంపిణీ చేశారు. ఖాళీ స్థలాల్లో తప్పనిసరిగా మొక్కలను పెంచాని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో చైర్మెన్ గూడెం మల్లయ్య, కౌన్సిలర్లు రేఖాప్రవీన్, కొరబోయిన నాగరాజు(నాని), రంగ సురేష్‌గుప్త, కమీషనర్ తిరుపతి, శానిటరీ ఇన్స్‌పెక్టర్ వినయ్, మెప్మా సివో బిక్షపతిగౌడ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ, పిహెచ్‌సి కేటగిరీలలో

మిగిలిపోయిన ఖాళీలను భర్తీ చేయాలి

మెదక్ మున్సిపాలిటీ, జూలై 24 ప్రభాతవార్త: 2024 జూన్‌లో నిర్వహించిన ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లలో ఎస్సీ, ఎస్టీ, పీహెచ్‌సీ కేటగిరీలలో రెండు సబ్జెక్టుల్లో ప్రమోషన్ పొంది మిగిలిన పోస్టులలో ఏర్పడిన ఖాళీల్లో తిరిగి ఎస్సీ, ఎస్టీ, బీసీ కేటగిరీ వారితోనే భర్తీ చేయాలని, లేనట్లయితే వారికి సామాజికంగా నష్టం వాటిల్లుతుందని ఎస్టీయూటీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎర్ర రాజు, శివయ్య, అర్జున్, సురేందర్‌లు అన్నారు. ఈ మేరకు బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాధికారి రాధాకిషన్‌లకు వినతిపత్రాలు అందజేశారు.

జిల్లా విద్యాధికారికి వినతిపత్రం అందజేస్తున్న ఎస్టీయూ టీఎస్‌నేతలు

రైతులకు కొత్త రుణాలు మంజూరు చేయాలి

సంగారెడ్డి కలెక్టర్ వల్లూరు క్రాంతి

కల్హేర్, జూలై 24 ప్రభాతవార్త: రుణమాఫీ అయిన రైతుల రుణాలు రెన్యూవల్ చేసి కొత్త రుణాలు మంజూరు చేయాలని కలెక్టరు వల్లూరి క్రాంతి అన్నారు. బుధవారం కల్హేర్‌లోని ఎస్‌బిఐను ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా రుణమాఫీ, రుణాల రెన్యూవల్ ప్రక్రియలను పరిశీలించారు. బ్యాంకు పరిధిలో మొత్తం ఎంత మంది రైతులకు రుణమాఫీలు లబ్ధిపొందారు అన్న వివరాలను బ్యాంకు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రూ. ఒక లక్ష లోపు రుణాలు ఉన్న 660 మంది రైతులకు రుణమాఫీ వచ్చిందని బ్యాంకు మేనేజర్ జాదవ్ సంతోష్, కలెక్టరుకు తెలిపారు. ఇప్పటి వరకు 120 మంది రైతుల బ్యాంక్ సేవింగ్ ఖాతాలలో కోటి రూపాయలు జమ చేసినట్లు తెలిపారు. మిగిలిన 440 మంది రైతుల రుణమాఫీ డబ్బులు వారి సేవింగ్ ఖాతాలో జమ చేస్తున్నట్లు వారు తెలిపారు. రుణాలు సైతం చేస్తున్నట్లు తెలిపారు. రైతులు 1బి తీసుకురాగానే వెంటనే షెడ్యుల్ చేసి రుణమాఫీ డబ్బులు రైతులకు అందజేస్తున్నట్లు బ్యాంకు సిబ్బంది కలెక్టరుకు తెలిపారు. వ్యవసాయ అధికారులు గ్రామాల్లో గ్రామ సభలు ఏర్పాటుతో రైతులకు రుణమాఫీ పై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా బ్యాంకు వద్ద ఆమె రైతులతో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం రుణమాఫీ చేసి తిరిగి కొత్త రుణాలు ఇప్పించడం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

ఎస్‌బిఐని సందర్శించిన కలెక్టరు వల్లూరు క్రాంతి

లేక్ వ్యూ టాలెంట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలను సీజ్ చేస్తున్న మండల విద్యాధికారి నీలకంఠం

లేక్ వ్యూ టాలెంట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల సీజ్

కొల్చారం, జూలై 24 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని లేక్‌వ్యూ టాలెంట్ ఇంగ్లీష్ మీడియం ప్రైవేట్ పాఠశాలకు అనుమతులు లేని కారణంగా సీజ్ చేస్తున్నట్లు మండల విద్యాధికారి నీలకంఠం తెలిపారు. కొల్చారంలోని లేక్‌వ్యూ టాలెంట్ ఇంగ్లీషనమీడియం పాఠశాల ప్రభుత్వ నిబంధనలు పాటించలేదని జిల్లా విద్యాధికారి గతనెలలో గుర్తింపును రద్దుచేశారు. యాజమాన్యం అనుమతులు లేకున్నా పాఠశాలను నిర్వహిస్తున్నారని నీలకంఠం పలుమార్లు హెచ్చరించినా పట్టించుకోకుండా నడిపినందుకు బుధవారం సిబ్బందితో కలిసి సీజ్ చేశారు. ఈ సందర్భంగా నీలకంఠం మాట్లాడుతూ విద్యార్థులను ఇక్కడ నుండి వేరే పాఠశాలలో జాయిన్ చేయాలంటే ప్రభుత్వ ఆదేశానుసారం యూడైస్ ప్లేస్‌లో పర్మనెంట్ ఎడ్యుకేషన్ నెంబర్ ఉండాలని, కానీ ఈ లేక్ వ్యూ టాలెంట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు యూడైస్ కోడ్ లేనందున భవిష్యత్తులో విద్యార్థులు నష్టపోవడం జరుగుతుంది కావున విద్యార్థుల తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించాలని తెలిపారు. మళ్లీ పాఠశాల యాజమాన్యం గుర్తింపు పొందిన వెంటనే పాఠశాలను తెరవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ చౌరిగారి సాయికుమార్ తదితరులు ఉన్నారు.

రికార్డులను పరిశీలించిన ఆర్‌డిఓ రమాదేవి

తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న ఆర్‌డిఓ రమాదేవి

అల్లాదుర్గం, జూలై 24, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయాన్ని ఆర్‌డిఓ రమాదేవి మంగళవారం తనిఖీ చేశారు. కార్యాలయంలో పలు రికార్డులను ఆర్‌డిఓ పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న ధరణి ఫైల్స్ పై తహసీల్దార్ సతీస్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్‌డిఓ రమాదేవి మాట్లాడుతూ సిబ్బంది సమయ పాలన పాటించాలని, అంకిత భావంతో విధులు నిర్వహించాలని సూచించారు. కార్యాలయానికి సమస్యల పరిష్కారానికై వస్తున్న ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యేల చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సతీష్, ఉప తహసీల్దార్ నాయాబ్, ఆర్ఐ సందీప్, స్వర్ణలత, సిబ్బంది సాయిలు, కృష్ణ, లింగమణి తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్‌లో ప్రారంభమైన పిఆర్‌టియు సభ్యత్వాలు

జహీరాబాద్, జూలై 24, ప్రభాతవార్త: మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని పాఠశాలల్లో పిఆర్‌టియు సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని మంగళవారం సంఘం నాయకులు ప్రారంభించారు. ఎంపిపిఎస్ చిన్న హైద్రాబాద్, యుపిఎస్ హోతి(బి), కొత్తూర్(బి), దిడిగి, బూర్దిపాడ్, తుంకుంట, బూచినెల్లి, సత్వార్, చిరాగ్‌పల్లి గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో సభ్యత్వాలను పొందినట్లు పిఆర్‌టియు జహీరాబాద్ అధ్యక్షులు తులసీరామ్ రాథోడ్, ప్రధాన కార్యదర్శి శ్రీశైలంలు తెలిపారు. కార్యక్రమంలో పిఆర్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎన్ వరాలు, డి శ్రీనివాస్, ప్రదీప్ కుమార్, మొగుడంపల్లి అధ్యక్షులు చంద్రు రాథోడ్, ఝరాసంగం అధ్యక్షులు రత్నయ్య, కోహీర్ ప్రధాన కార్యదర్శి అమర్నాథ్‌రెడ్డి, నాయకులు మోహన్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు

పిఆర్‌టియు సభ్యత్వాలు స్వీకరిస్తున్న దృశ్యం

గుంతలమయంగా ఉన్న రోడ్డుకు మరమ్మతులు చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు చేస్తున్న బిఆర్ఎస్ శ్రేణులు

వెల్దుర్తి, జూలై 24 ప్రభాతవార్త: వెల్దుర్తి నుండి మెదక్‌కు వెళ్లే రహదారి పెద్దపెద్ద గుంతలుగామారి వాహనదారులు నరకయాతన అనుభవిస్తున్నారు. వాహనదారుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని బుధవారం వెల్దుర్తి కంకర మిషన్ వారి సహకారంతో ఉప్పులింగాపూర్ మాజీ సర్పంచి, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భూపాల్‌రెడ్డి చొరవతో రోడ్డుపై డస్ట్ పొడర్, చిన్నకంకర వేసి తాత్కాలికంగా గుంతలను పూడ్చివేస్తున్నారు. వారు కంకర మిషన్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయా గ్రామాల నుండి నిత్యం ప్రజలు వ్యాపారం, పనుల నిమిత్తం జిల్లా కేంద్రమైన మెదక్‌కు వెళ్లాలంటే చినుకులు పడితే చాలు చిత్తడిగా మారి పెద్దపెద్ద గుంతలు ఉండటంతో ప్రయాణానికి, ప్రజా రవాణాకు బస్సులు రావాలంటే ఎంతో ఇబ్బంది ఉండేదన్నారు. అలాంటి ఇబ్బందిని ఎవరో వస్తారు, ఏదో చేస్తారని ఎదురుచూడకంగా బీఆర్ఎస్ నాయకుల చొరవతో తాత్కాలిక మరమ్మత్తులు చేయించారు. కాగా ప్రభుత్వం చొరవ తీసుకొని మెదక్, నర్సాపూర్ ఎమ్మెల్యే ఇద్దరు కలిసి మెదక్ నుండి వెల్దుర్తి వరకు డబుల్ రోడ్డు విస్తరణ కోసం ప్రతిపాదనలు పంపి, రోడ్డును బాగు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

తెలంగాణ ఊసే లేని కేంద్ర బడ్జెట్

మాట్లాడుతున్న విజయకుమార్

పుల్కల్, జూలై 24, ప్రభాతవార్త: కేంద్రం పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రం ఊసే లేకుండా చేశారని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు విజయకుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బిజెపికి 8 మంది పార్లమంట్ సభ్యులు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా రాష్ట్రానికి నిధులు మంజూరు చేయించుకోవడంలో పూర్తిగా విఫలం అయ్యారని విమర్శించారు. కేంద్రం పరిస్థిలా గుంటే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు గడుస్తున్నా 6 గ్యారంటీలను అమలు చేయడంలో సఫలీకృతులు కాలేకపోయారని సిఎం రేవంత్‌రెడ్డిని విమర్శించారు.

కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి మొండి చేయి

-కేంద్రం తీరుపై బిఆర్ఎస్ నాయకుల ఆందోళన

రామచంద్రాపురం, జూలై 24, ప్రభాతవార్త: కేంద్రం మంగళవారం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి మొండి చేయి చూపించిందని బిఆర్ఎష్ నాయకులు, ప్రజాప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం రామచంద్రాపురంలోని భారతీ నగర్ డివిజన్ కార్పోరేటర్ వి సింధూ ఆదర్శ్‌రెడ్డి ఆధ్వర్యంలో తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి మాట్లాడుతూ మెదక్ ఎంపిగా బిజెపి ఎంపిని పార్లమెంట్‌కు పంపినా ప్రయోజనం లేకుండా పోయిందని, వట్టినాగులపల్లి-జోగిపేట, మెదక్ నూతన రైల్వే లైన్ కోసం జిల్లా ప్రజల ఎదురు చూసనా బడ్జెట్‌లో ఎలాంటి ప్రకటన లేకపోవడం ప్రజలను అసంతృప్తికి గురిచేసిందని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం మియాపూర్ నుంచి ఇస్నాపూర్ వరకు మెట్రో రైలు విస్తరణచేస్తామని చెప్పారని, మెట్రో రైలునుసంగారెడ్డి వరకు పొడిగించాలని డిమాండ్ చేశారు. రీజనల్‌రింగ్ రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బయ్యారం స్టీల ప్యాక్టరీ, కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ అభ్యర్థనలు ఉన్నాయని, రాష్ట్రంలోని ఏ నీటి పారుదల ప్రాజెక్టులకు జాతీయ హోదా మంజూరు చేయలేదని విమర్శించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామరావు జన్మదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఆదర్శ్‌రెడ్డి, పటాన్‌చెరు కార్పోరేటర్‌మెట్టు కుమార్ యాదవ్, జిన్నారం, పటాన్‌చెరు మాజీ జడ్పీటిసి సభ్యులు బాల్‌రెడ్డి, శ్రీకాంత్‌గౌడ్, జిన్నారం ఉద్యమ కారుడు వెంకటేష్ గౌడ్, మాజీ కార్పోరేటర్లు అంజయ్య యాదవ్, కుమార్ గౌడ్, జగన్నాథ్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి పాటి సత్యనారాయణ, దేవేంద్రచారి, రమేష్, నరసింహ, గౌస్, రామకృష్ణ, భీంరావు, కుతుబుద్దీన్, జావిద్, భీమన్న తదితరులు పాల్గొన్నారు.

భక్తుల పూజలందుకున్న చందన లేపనుడు

న్యాల్‌కల్, జూలై 24, ప్రభాతవార్త: సంకష్టహర చతుర్థి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం మండల పరిధిలోని రేజింతల్, హద్నూర్ గ్రామాల శివారులోని స్వయంభూవు శ్రీసిద్ధివినాయకుడు, శ్రీవరసిద్ధి వినాయ ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిరు జల్లులు కురుస్తున్నా భక్తులు ఆలయాలకు చేరుకుని అర్చకులు మోహన్‌రావు, ప్రకాష్, వినోద్, వెంకటేశ్వర్‌జ్యోషిలు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. రేజింతల్ ఆలయానికి చేరుకున్న భక్తులకు జహీరాబాద్, హైదరాబాద్, కర్నాటకలోని బెంగళూరు, గుల్బర్గా, బీదర్, ముదోల్ పట్టణాలకు చెందిన 19 మంది భక్తులు, హద్నూర్ ఆలయంలో ఆలయ కమిటీ సహకారంతో ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. రేజింతల్ ఆలయంలో సిద్ధి బుద్ధి సమేత గణపతి కళ్యాణోత్సవాన్ని అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తూ నిర్వహించారు. చంద్రోదయ అనంతరం ఆలయంలో బ్రాహ్మణులకు, భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు మొండిచేయి

-బిఆర్ఎస్ మండల అధ్యక్షులు విఠల్‌రావు

మనూర్, జూలై 24, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు మొండిచేయి చూపించిందని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు విఠల్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రం నుంచి బిజెపి పార్లమెంట్ సభ్యులు 8 మంది, ఇద్దరు కేంద్ర క్యాబినెట్‌లో ఉన్నా తెలంగాణకు మొండి చేయి చూపించడం తగునా అని ప్రశ్నించారు. కేంద్ర మంత్రులు, ఎంపిలు తెలంగాణకు నిధులు తీసుకురావడంలో విఫలమయ్యారని విమర్శించారు.

డవ్వూరులో శానిటేషన్ పనులను పరిశీలించిన ఎంపిడిఓ

మనూర్, జూలై 24, ప్రభాతవార్త: మండల పరిధిలోని డవ్వూరు గ్రామంలో నిర్వహిస్తున్న శానిటేషన్ పనులను మంగళవారం ఎంపిడిఓ అలివేలు మంగ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచు కునేలా ఎవరికి వారు చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉంటాయని, అందుకు ప్రజలు తగు జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలన్నారు. గ్రామాల్లో బ్లీచింగ్ పౌడర్, మురుగుకాల్వల పరిశుభ్రత చేయిస్తున్నామన్నారు.

ఎస్ఐని సన్మానించిన బిజెపి నేత

సిర్గాపూర్, జూలై 24, ప్రభాతవార్త: సిర్గాపూర్ పోలీసు ఠాణాలో ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన వెంకటరెడ్డిని మంగళవారం భారతీయ జనతా పార్టీ నాయకులు అరుణ్‌రాజ్ శేరికార్ మర్యాద పూర్వకంగా కలుసుకుని శాలువాతో సత్కరించారు. మండలంలో శాంతి భద్రతల సహకారినికి పార్టీ తరఫున తన వంతు సహకారం అందిస్తానని ఎస్కి అరుణ్‌రాజ్ శేరికార్ హామి చేశారు.

పట్టణంలో పద్మశాలి భవన నిర్మాణానికి భూమి పూజ

సదాశివపేట, జూలై 24, ప్రభాతవార్త: పట్టణంలోని 16వ వార్డులో పద్మశాలి భవన నిర్మాణానికి మంగళవారం భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ వైస్ చైర్మన్, అధికారులు, కౌన్సిలర్లు, పద్మశాలి సంఘం నాయకులు శివరాజ్‌పాటిల్, విద్యాసాగర్‌రెడ్డి, ఇంద్రమోహన్, ఆకుల శివకుమార్, నేనేవత్ శ్రీనివాస్, ప్రకాష్, సమి, జున్ను, సతని శ్రీశైలం, సత్యం తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల సంబరాలు

సదాశివపేట, జూలై 24, ప్రభాతవార్త: మండల పరిధిలోని కోనాపూర్‌లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులు సంబరాలు చేసుకున్నారు. సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి డిసిసి నాయకులు కోనాపూర్ బక్కప్ప ఆధ్వర్యంలో రైతులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా డిసిసి నాయకులు కోనాపూర్ బక్కప్ప మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా రేవంత్‌రెడ్డి చేసిన రుణమాఫీ హామిని సిఎం నెరవేర్చుకున్నారని, రైతుల కుటుంబాల్లో ఆనందాలు వెల్లివిరుస్తున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షులు దశరథ్, మార్కెట్ కమిటి నాయకులు శివకుమార్, మాజీ సర్పంచ్ అబిద్, మక్బుల్, గోప్లరం వీరన్న, జగదీశ్వర్, మాణయ్య, వీరన్న, రాజు, అంజన్న, కృష్ణ, శివరాములు, రైతులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

-పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు సందీప్

అరెస్టు అయిన పీడీఎస్‌యూ నాయకులు

కొండాపూర్, జూలై 24 ప్రభాతవార్త: ప్రజా పాలనలో అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, విద్యారంగానికి బడ్జెట్‌లో 30 శాతం నిధులు కేటాయించాలని, పెండింగ్ స్కాలర్‌షిప్స్, ఫీజ్ రియంబర్స్‌మెంట్ 8 వేల కోట్ల బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఛలో అసెంబ్లీ కార్యక్రమానికి పీడీఎస్‌యూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బుధవారం హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్తున్న సందర్భంగా అర్ధరాత్రి ఇంటికి వచ్చి అక్రమంగా అరెస్టు చేసి కొండాపూర్‌లో పీఎస్‌కు తీసుకెళ్లడం జరిగింది. అనంతరం పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు సందీప్ మాట్లాడుతూ విద్యారంగానికి పెద్దపీట వేస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సరిపడా నిధులు కేటాయించకుండా గత ప్రభుత్వం అవలంభించిన విద్యార్థి వ్యతిరేక విధానాలు, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందన్నారు. మాటలకే ప్రజా ప్రభుత్వమని చెప్పుకుంటూ ఆచరణలో ప్రజా పాలన అనేటటువంటి దానికి పారదర్శకత చూపకపోవడం సిగ్గుచేటని అన్నారు. గురుకులాలకు పక్క భవనాలు లేక వర్షాకాలంలో అద్దె భవనాల్లో గురుకుల విద్యార్థులు తీనరవ ఇబ్బందులు ఎదర్కొంటున్నారని, దీనికి ప్రధాన కారణం నిధులు కొరతే అన్నారు. విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించి విద్యార్థుల భవిష్యత్తును తిర్చిదిద్దే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. అరెస్టు అయిన వారిలో డివిజన్ నాయకులు అనిల్, నితిన్ తదితరులు ఉన్నారు.

ప్రతి ఇంటికి తాగునీటిని అందించడమే లక్ష్యం

-మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి

అమీన్‌పూర్, జూలై 24 ప్రభాతవార్త: శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా రక్షిత మంచినీటిని అందించడమే లక్ష్యంగా మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తెలిపారు. అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని సాయి అంబిక ఫేస్-1 కాలనీలో మిషన్ భగీరథ పైప్ లైన్ పనులకు అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం రాజేశ్వరి ఫేస్-2 కాలనీలో ఏర్పాటు చేసిన 75వ వన మహోత్సవం హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ మున్సిపల్ కమీషనర్ జ్యోతిరెడ్డి, కౌన్సిలర్ కల్పన ఉపేందర్‌రెడ్డి, కృష్ణ, కోఆప్షన్ సభ్యులు తలారి రాములు, సీనియర్ నాయకులు కొల్లూరు యాదగిరి, కాలనీ వాసులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బిసి డిక్లరేషన్‌ను అమలు చేయాలి

-తహసీల్దార్‌కు బిజెపి నాయకుల వినతి

కంది, జూలై 24, ప్రభాతవార్త: మండల కేంద్రమైన కందిలోని రెవిన్యూ కార్యాలయంలో మంగళవారం భారతీయ జనతా పార్టీ ఓబిసి మండల అధ్యక్షులు బీరయ్యయాదవ్ ఆధ్వర్యంలో శాసన సభ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి సభలో రేవంతరెడ్డి బిసిలకు చేసిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్‌కు వినతి పత్రం అందచేశారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నర్సారెడ్డి, సంగారెడ్డి అసెంబ్లి కన్వీనర్ యం విష్ణువర్ధన్‌రెడ్డి, ఓబిసి సంగారెడ్డి జి